# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 41, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 09- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## కొత్త మంత్రులకు శుభాభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి... ముగ్గురూ తొలిసారి ఎమ్మెల్యేలే!



తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

నూతన మంత్రులు, డిప్యూటీ స్పీకర్ నియామకం

- వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు

## మస్క్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

- వ్యయ బిల్లుపై ఇరువురి మధ్య ముదిరిన వివాదం



- ఆ పనిచేస్తే మస్క్‌ను తీవ్రంగా దండించాల్సి వస్తుందన్న ట్రంప్
- రిపబ్లికన్లకు వ్యతిరేకంగా మస్క్ నిధులిస్తే తీవ్ర పరిణామాలు

## దేశంలో కోవిడ్ కలకలం.. ఆరు వేలు దాటిన యాక్టివ్ కేసులు



- దేశంలో కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదు
- దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కోవిడ్-19 యాక్టివ్ కేసుల సంఖ్య 6,133కి చేరుకుంది



# తెలంగాణ క్యాబినెట్ విస్తరణ..
# నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం
- మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక
- గడ్డం వెంకటస్వామి వారసుడిగా..
- ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి
- వాకిటి శ్రీహరి రాజకీయ నేపథ్యమిది






హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగింది. రాజ్‌భవన్‌లో నూతన మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి

మిగతా.. 2లో

### వక్ఫ్ (సవరణ) చట్టం 2025కు
# రాష్ట్రపతి ఆమోదం

చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభ, రాజ్యసభల్లో హృదయపూర్వక చర్చలు

అధిక సంఖ్యలో సభ్యులు బిల్లుకు మద్దతు

లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వక్ఫ్ (సవరణ) చట్టం 2025 కు ఏప్రిల్ 5న అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభ, రాజ్యసభల్లో హృదయపూర్వక చర్చలు జరుగగా, అధిక సంఖ్యలో సభ్యులు బిల్లుకు మద్దతు ప్రకటించారు. లోక్‌సభలో


మిగతా.. 2లో





## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం ప్రధాని మోదీ

కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి



## అదానీ వార్షిక వేతనం రూ.10.41 కోట్లు.. సొంత ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ!

దేశంలోని తోటి పారిశ్రామికవేత్తలు, తన గ్రూప్ కంపెనీల్లో పని చేస్తున్న కొంత మంది ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ కావడం గమనార్హం

# ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే..

- రాజధాని మహిళలపై సాక్షి టీవీలో జర్నలిస్ట్ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు
- జర్నలిస్ట్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, ఖండన
- స్త్రీ జాతిని అవమానిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం
- మాజీ సీఎం జగన్ తీరుపై చంద్రబాబు అసంతృప్తి, విచారం
- మహిళల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



అమరావతి: రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్

మిగతా.. 2లో

### మోదీ, చంద్రబాబు వద్ద చదువుకుని...
## రాహుల్ వద్ద ఉద్యోగం చేస్తున్నా

హైదరాబాదులో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ

హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ఇటీవల నీతి ఆయోగ్ సమావేశం సందర్భంగా జరిగిన సంభాషణ వెల్లడించిన వైనం



హైదరాబాద్: హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఓ ఆసక్తికర అంశాన్ని అందరితో పంచుకున్నారు. ఇటీవల తాను ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన

మిగతా.. 2లో

## దత్తాత్రేయది పేరుకు హిందుత్వం
# మతం భారతీయం

### 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం

- ★ అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ
- ★ దత్తాత్రేయ కోరుకున్నది జనహితం ఆయనది లౌకికవాదం
- ★ హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ
- ★ రాజకీయాల్లో నీతి, నిజాయితీ సిద్ధాంతాలు ముఖ్యం: వెంకయ్య




హైదరాబాద్: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయది పేరుకు హిందుత్వం మతం భారతీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ అని అభివర్ణించారు. దత్తాత్రేయ కోరుకున్నది జనహితం ఆయనది లౌకికవాదమని కొనియాడారు. లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్‌గా నిలిచారని సీఎం ప్రశంసించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమర (ఆదివారం) జరిగింది. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం రచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ నజీర్, ఏపీ మంత్రి సత్యకుమార్, పలు రాష్ట్రాల గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. .ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ,

మిగతా.. 2లో



## ఏపీ రాష్ట్ర చరిత్రలోనే భారీగా ప్రమోషన్లు..

- వైకాపా సానుభూతి ఉద్యోగులకు కూడా..
- ఆన్‌లైన్ ద్వారా 4,853 పదోన్నతులు, 35,235 బదిలీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు విద్యాశాఖ ప్రకటన
- "టీచర్ ట్రాన్స్‌ఫర్స్ యాక్ట్"ను అమల్లోకి

## విజయవాడలో 'సెలూన్ కొనికి' ప్రారంభోత్సవం...

విజయవాడలో 'కొనికి' పేరుతో నూతన సెలూన్ ప్రారంభం

ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పాల్గొన్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

సెలూన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ట్రెండీ దుస్తుల్లో ఆకట్టుకున్న పవన్ కల్యాణ్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలో సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన "కొనికి" అనే సెలూన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, యార్లగడ్డ వెంకట్రావు ఇరువురూ

మిగతా.. 2లో



## కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం ఏంటీ

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల.. కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు. ఆదివారం

మిగతా.. 2లో

## ఇదిగో ఇందుకే మేం దాడులు చేస్తున్నాం.. ఇజ్రాయెల్ సైన్యం

ఇజ్రాయెల: గాజాలో హమాస్ ను తుడిచిపెట్టేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్%-%ఐడీఎఫ్) దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆసుపత్రులపైనా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని, అమాయక ప్రజలను చంపేస్తోందంటూ ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివిధ దేశాధినేతలు ఇప్పటికే ఇజ్రాయెల్ తీరును తప్పుబడుతున్నారు. ప్రధాని నెతన్యాహు ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, తాజాగా గాజాపై దాడులను సమర్థించుకుంటూ ఐడీఎఫ్ తాజాగా ఓ వీడియో బయటపెట్టింది. ఖాన్ యూనిస్‌లోని ఒక కీలకమైన ఆస్పత్రి కింద హమాస్ సొరంగం కనుగొన్నామంటూ ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీడియోలోని దృశ్యాలను గమనిస్తే.. యూరోపియన్ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఓ సొరంగం కనిపిస్తోంది. దీనిని హమాస్ కమాండ్-అండ్-కంట్రోల్ సెంటర్‌గా ఉపయోగిస్తోందని, ఇక్కడి నుంచే ఇజ్రాయెల్ పై దాడులకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఐడీఎఫ్ ఆరోపించింది. సొరంగంలో ఆయుధాలు, నిఘా సామగ్రి ఇతర పరికరాలు ఉంచిన కంట్రోల్ రూములు కూడా కనిపిస్తున్నాయి. హమాస్ తన ప్రయోజనాల కోసం గాజాలోని ఆసుపత్రులను స్థావరాలుగా వాడుకుంటూ పౌరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని ఐడీఎఫ్ ఆరోపించింది. 2023లోనూ ఇదే విధంగా గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా కింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఐడీఎఫ్ పేర్కొంది. వాటిని ధ్వంసం చేయడానికి తాము దాడులు చేసినప్పుడు అక్కడ ఉన్న అమాయకులు సైతం ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది.

## అదానీ వార్షిక వేతనం రూ.10.41 కోట్లు..

### సొంత ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ!

ఇంటర్నెట్‌డెస్క్: దేశంలోని అత్యంత సంపన్నుల్లో రెండో స్థానంలో ఉన్న అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. అయితే, దేశంలోని తోటి పారిశ్రామికవేత్తలు, తన గ్రూప్ కంపెనీల్లో పని చేస్తున్న కొంత మంది ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ కావడం గమనార్హం. ఓడరేవులు, ఇంధన రంగాల్లో విస్తరించిన తొమ్మిది లిస్టెడ్ కంపెనీల్లో కేవలం రెండింటి నుంచి మాత్రమే ఆయన వేతనం తీసుకున్నారు. 2023-24లో రూ.9.26 కోట్లుగా ఉన్న ఈ మొత్తం 2024-25లో 12 శాతం పెరిగింది. గ్రూప్‌లో ప్రధాన సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.26 కోట్లు అందుకున్నారు. ఇతర అలవెన్సులు, ప్రయోజనాల రూపంలో మరో రూ.28 లక్షలు ఆయనకు లభించాయి. దీంతో ఆయన మొత్తం రూ.2.54 కోట్లు తీసుకున్నాయి. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.2.46 కోట్ల కంటే కొంచెం ఎక్కువ. మరో కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషనల్ ఎకనమిక్ జోన్ నుంచి రూ.1.8 కోట్ల వేతనం, రూ.6.07 కోట్ల కమిషన్ (లాభాల్లో వాటా) తో కలిపి రూ.7.87 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది ఈ మొత్తం రూ.6.8 కోట్లుగా ఉంది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ వార్షిక వేతనం రూ.15కోట్లుగా ఉండేది. అయితే, కొవిడ్ తర్వాత ఆయన వేతనాన్ని తీసుకోవడం లేదు. ఇక భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీత్ మిత్తల్ (2023-24లో రూ.32.27 కోట్లు), రాజీవ్ బజాజ్ (రూ.53.75 కోట్లు), పవన్ ముంజాల్ (రూ.109 కోట్లు), ఎల్అండ్‌టీ ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రమణ్యం (76.25 కోట్లు), ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్ (రూ.80.62కోట్లు) వేతనాలు అదానీ కంటే అధికంగా ఉన్నాయి. అదానీ గ్రూప్‌లోని కొందరు ఎగ్జిక్యూటివ్‌ల జీతాలు కూడా గౌతమ్ కంటే ఎక్కువ. ఏఈఎల్ సీఈఓ వినయ్ ప్రకాశ్ రూ.69.34 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీఈఓ వినీత్ ఎస్.జైన్ రూ. 11.23 కోట్లు అందుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. అదానీ సంపద విలువ 82.5 బిలియన్ డాలర్లు. హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల ఆయన ఆస్తుల విలువ సుమారు 150 బిలియన్ డాలర్ల మేరకు తగ్గింది. అయినప్పటికీ గతేడాదిలో రెండు సార్లు ఆసియా అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఇక.. ప్రపంచంలోని సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ 104 బిలియన్ డాలర్ల సంపదతో 17వ స్థానంలో, అదానీ 20వ స్థానంలో ఉన్నారు.

## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం: ప్రధాని మోదీ

ఢిల్లీ: మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు. అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా వారి గౌరవాన్ని కాపాడడం నుంచి జన్‌ధన్ ఖాతాలతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేంత వరకు ఎన్నో పథకాలు అమలు చేశాం. పేద మహిళల ఆరోగ్యం దృష్ట్యా 'ఉజ్వల్ యోజన' పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించాం. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'తో పేదలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ప్రతి ఆడబిడ్డను రక్షించేందుకు, వారు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'ను అమలు చేశాం. పేదలు, రైతులు, యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మీరంతా చూశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 11 ఏళ్లుగా కృషి చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## మోదీ, చంద్రబాబు వద్ద చదువుకుని...
## రాహుల్ వద్ద ఉద్యోగం చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఓ ఆసక్తికర అంశాన్ని అందరితో పంచుకున్నారు. ఇటీవల తాను ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యానని, ఈ సందర్భంగా ఆయనతో కలిసి మధ్యాహ్న భోజనం చేశానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా మోదీ... చంద్రబాబు గారిని చూపించి మీ సన్నిహితుడు కూడా ఇక్కడే ఉన్నారు అని చెప్పారు. అప్పుడు నేను... స్కూల్ మీ (బీజేపీ) వద్ద చదువుకున్నాను... కాలేజి ఆయన (చంద్రబాబు) వద్ద చదువుకున్నాను... ఇప్పుడు రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నాను అని చెప్పాను. దాంతో అందరూ నవ్వేశారు" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## మస్క్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన వివాదాస్పద వ్యయ బిల్లుకు అనుకూలంగా ఓటు వేసే రిపబ్లికన్లను శిక్షించేందుకు మస్క్ ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ ప్రతిపాదించిన "బిగ్ బ్యూటిఫుల్ బిల్"ను మస్క్ తీవ్రంగా విమర్శించడంతో ఈ వివాదం మొదలైంది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్న కొందరు చట్టసభ సభ్యులు, బిల్లుకు మద్దతిచ్చే రిపబ్లికన్లపై ప్రైమరీ ఎన్నికల్లో పోటీకి నిధులు సమకూర్చాలని గత ఏడాది అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి మద్దతు ఇచ్చిన మస్క్‌ను కోరారు. దీనిపై స్పందించిన ట్రంప్.. "అతను (మస్క్) అలా చేస్తే చాలా తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది" అని ఎన్బీసీ న్యూస్‌తో అన్నారు. మస్క్ "అగౌరవంగా" ప్రవర్తించారని కూడా ట్రంప్ ఆరోపించారు. మస్క్‌తో సంబంధాన్ని చక్కదిద్దుకోవాలనే కోరిక తనకు లేదని, అతనితో మాట్లాడే ఉద్దేశం కూడా లేదని ట్రంప్ స్పష్టం చేశారు.

## దేశంలో కోవిడ్ కలకలం..
## ఆరు వేలు దాటిన యాక్టివ్ కేసులు

ఢిల్లీ: భారత్‌లో రోజురోజుకూ కోవిడ్-19 యాక్టివ్ కేసులు పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. దేశంలో కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కోవిడ్-19 యాక్టివ్ కేసుల సంఖ్య 6,133కి చేరుకుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కోవిడ్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో ఆరుగురు మృతి చెందారు. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతి చెందారు. కేరళలో 1950, గుజరాత్‌లో 822, బెంగాల్‌లో 693, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కోవిడ్ మృతుల సంఖ్య కూడా పెరగడంతో మరో 'కరోనా వేవ్'ముంచెత్తుతుందా అన్న భయాలు సైతం వివిధ వర్గాల ప్రజల్లో నెలకొన్నాయి. కేరళలో అత్యధిక పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ తర్వాతి స్థానాల్లో నిలుస్తున్నాయి. కేరళలో శనివారం నాటికి (గత 24 గంటల్లో) 192, గుజరాత్‌లో 107, పశ్చిమబెంగాల్‌లో 58, కర్ణాటకలో 15, ఆంధ్రప్రదేశ్‌లో 12 కొత్త యాక్టివ్ కేసులు వెలుగు చూశాయి. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లోనూ యాక్టివ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేసుల వ్యాప్తికి కారణమైన ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్లు, లీనియేజ్‌లు ఎగువ శ్వాసకోశ వ్యవస్థ (అప్పర్ రెస్పిరేటరీ) పైనే ప్రభావం చూపుతున్నందున పెద్దగా భయపడాల్సిన పనిలేదని వైద్య నిపుణులు అంటున్నారు.

## కొత్త మంత్రులకు శుభాభినందనలు
## తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి...

### ముగ్గురూ తొలిసారి ఎమ్మెల్యేలే!

### తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ

### నూతన మంత్రులు, డిప్యూటీ స్పీకర్ నియామకం

హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నూతన మంత్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషెస్ తెలియజేశారు. నూతన మంత్రులుగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా, శాసనసభ ఉపసభాపతి (డిప్యూటీ స్పీకర్)గా రామచంద్రు నాయక్ నియమితులయ్యారు. దీనిపై రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. "నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న వివేక్ వెంకట స్వామి గారు, అడ్లూరి లక్ష్మణ్ గారు, వాకిటి శ్రీహరి గారికి నా అభినందనలు. శాసనసభలో ఉప సభాపతి బాధ్యతలు స్వీకరించబోతున్న రామచంద్రు నాయక్ గారికి నా అభినందనలు..." అని పేర్కొన్నారు. కాగా, మంత్రివర్గంలో చాన్స్ దక్కించుకున్న ఈ ముగ్గురు కూడా తొలిసారి ఎమ్మెల్యేలు కావడం విశేషం. వివేక్ వెంకటస్వామి గతంలో ఎంపీగా పనిచేసిన సంగతి తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక వాకిటి శ్రీహరి మక్తల్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందగా, అడ్లూరి లక్ష్మణ్ ధర్మపురి సెగ్మెంట్లో విజేతగా నిలిచారు.

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణ..
# నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు.

గడ్డం వెంకటస్వామి వారసుడిగా..

గడ్డం వివేక్ చెన్నూరు నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో తెరాస(ప్రస్తుతం భారాస)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో తెరాస నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ వివేక్ తెరాసలో చేరారు. ఎంపీ టికెట్ దక్కకపోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత భాజపాలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్.. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 2024లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా వివేక్ కుమారుడు వంశీ గెలిచారు.

ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి




అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. భారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో ఆయన కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1996-2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010-2012 మధ్య కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా పనిచేశారు. 2009లో అసెంబ్లీ ఎన్నికలు, 2010 ఉపఎన్నికలో ఓడారు. 2013-14 మధ్య ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2018 నుంచి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

వాకిటి శ్రీహరి రాజకీయ నేపథ్యమిది

ఎమ్మెల్యే అయిన తొలిసారే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. ఆయన 1972లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. భారాస అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,522 ఓట్ల తేడాతో గెలిచారు. 2014-2018 మధ్య మక్తల్ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. 2001-2006 మధ్య మక్తల్ సర్పంచిగా ఉన్నారు. నారాయణపేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా పని చేశారు.



మొదటి పేజి తరువాయి

## దత్తాత్రేయది పేరుకు హిందుత్వం
## మతం భారతీయం

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ,జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ అని అన్నారు. దత్తాత్రేయను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. "దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకిక వాదం. ఆయన పాటించేది మత సామరస్యం. 'అలయ్ బలయ్' పేరుతో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తెచ్చారు. అందరినీ కలిపేందుకు వేదిక రూపొందించారు. ఆయనకు విరోధులు ఎవరూ ఉండరు. ఆయనకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదు. దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు, సీఎంలకు లేఖలు రాశారు. లేఖలు రాయడంలో అంబాసిడర్‌గా నిలిచారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారు. ఉత్తర, దక్షిణ భారత్ ప్రజలతో ఆయన మమేకమయ్యారు" అని చంద్రబాబు తెలిపారు

### రాజకీయాల్లో నీతి, నిజాయితీ సిద్ధాంతాలు

### ముఖ్యం: వెంకయ్య

బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ రచించారని తెలిపారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ సిద్ధాంతాలు ముఖ్యమని ఉద్ఘాటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే వారికి ఎన్నికల్లో సరైన జవాబివ్వాలని వెంకయ్యనాయుడు తెలిపారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. మనోహర్ షిండే వల్లే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. "ఆర్ఎస్సెస్ నా ప్రాణం, నా ఆత్మ, నా సర్వం. వి రామారావు నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చి నడిపించారు. ఇంద్రాసేనారెడ్డి కూడా నా వెన్నంటే ఉన్నారు. రాజకీయాలు వృత్తి, వ్యాపారం కోసం కాదు.. సమాజం కోసం. సమాజం కోసం పనిచేయాలి. పేదల వృద్ధికి కృషి చేయాలి"అని అన్నారు.

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ.. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇది కేవలం వ్యక్తిగత ప్రయాణం కాదని, గత 60 ఏళ్లలో భారత రాజకీయ, సామాజిక మార్పులకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి వ్యక్తిని అందించినందుకు దత్రాత్రేయ తల్లిదండ్రులకు దేశం కృతజ్ఞతలు చెబుతోందన్నారు. "దత్తాత్రేయ.. వాజ్‌పేయీ, అద్వానీ వంటి ప్రముఖులతో కలిసి పనిచేశారు. పని చేసిన ప్రతి హోదాలో పేదలకు మేలు చేసేందుకు విశేషంగా కృషి చేశారు. అలయ్ బలయ్ ద్వారా అందరినీ ఒక తాటిపైకి తీసుకొస్తున్నారు. అధికారం కేవలం పరపతి, పేరు కోసం కాదు.. సేవ చేసేందుకు అనేందుకు ఆయన జీవితం ఒక నిదర్శనం"అని అన్నారు. కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ, ఏపీ, ఒడిశా, త్రిపుర గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, జస్టిస్ అబ్దుల్ నజీర్, కంభంపాటి హరిబాబు, ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భాజపా ఎంపీ లక్ష్మణ్, కాంగ్రెస్ నేతలు కె.కేశవరావు, వి.హనుమంతరావు తదితరులు హాజరయ్యారు.

## ఏపీ రాష్ట్ర చరిత్రలోనే భారీగా ప్రమోషన్లు..

అమరావతి: ఏపీ రాష్ట్ర చరిత్రలోనే వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు లభించాయి. వీరిలో వైకాపా సానుభూతి ఉద్యోగులు కూడా ఉన్నారు. అయితే, ఈ ప్రమోషన్లలో ఎలాంటి తారతమ్యాలు కల్పించ లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం కొందరికి అన్యాయం జరిగిందంటూ ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి, పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా, కేవలం సర్వీసునే ప్రామాణికంగా తీసుకుంటున్న ఈ ఆన్‌లైన్ విధానంపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు స్పష్టంచేసింది. పైరవీలకు, రాజకీయ జోక్యానికి ఆస్కారం లేదని భరోసా ఇచ్చింది. ఈ యేడాది రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా, ఎటువంటి రాజకీయ ప్రమేయానికి తావులేకుండా ఆన్‌లైన్ ద్వారా 4,853 పదోన్నతులు, 35,235 బదిలీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఉపాధ్యాయ సంఘాలతో పలు దఫాలుగా చర్చించి, వారి సూచనలు పరిగణనలోకి తీసుకుని, ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం "టీచర్ ట్రాన్స్‌ఫర్స్ యాక్ట్"ను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం అన్ని బదిలీలను కేవలం ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తున్నారు. 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఆన్‌లైన్ బదిలీల్లో ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం పలు నూతన సాంకేతిక సౌకర్యాలు ప్రవేశపెట్టారు. మండల కేంద్రం నుంచి పాఠశాల దూరం, క్లస్టర్లలో ఖాళీల వివరాలు స్పష్టంగా చూపుతున్నారు. ఆప్షన్లను పలుమార్లు మార్చుకునే వీలు, అవగాహన వీడియోలు, సాంకేతిక సందేహాల నివృత్తికి సహాయ కేంద్రాలు ఏర్పాటుచేశారు. తప్పనిసరి బదిలీ అయ్యేవారు తమ ఆప్షన్లను ఖచ్చితంగా ఖరారు చేయాల్సి ఉంటుంది. గతంలోని మాన్యువల్ కౌన్సెలింగులో ఖాళీల వివరాలు వెంటనే తెలియక సీనియర్లు నష్టపోవడం, రోజుకు కొద్దిమందికే కౌన్సెలింగ్ సాధ్యమవడం, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సిన ఇబ్బందులు వంటి సమస్యలుండేవని విద్యాశాఖ గుర్తుచేసింది. ఆన్‌లైన్ విధానం వీటికి తెరదించి, సమయం, శ్రమ ఆదా చేయడంతో పాటు, పైరవీలకు పూర్తి అడ్డుకట్ట వేసిందని అధికారులు స్పష్టం చేశారు. సీనియారిటీకి న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1998లో బదిలీల కోసం కౌన్సెలింగ్ విధానం ప్రారంభం కాగా, మాన్యువల్ పద్ధతిలోని లోపాలను అధిగమించేందుకు 2015లో తొలిసారిగా వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ విధానం ఉపాధ్యాయులలో నమ్మకాన్ని పెంపొందించింది. గత ప్రభుత్వం కూడా ఇదే ఆన్‌లైన్ విధానాన్ని కొనసాగించగా, ప్రస్తుత ప్రభుత్వం దానిని మరింత మెరుగుపరిచి, సాంకేతికత సాయంతో ఎలాంటి అపోహలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది.

### వక్స్ (సవరణ) చట్టం 2025కు
## రాష్ట్రపతి మోదం

మొదటి పేజి తరువాయి



హృదయపూర్వక చర్చలు జరుగగా, అధిక సంఖ్యలో సభ్యులు బిల్లుకు మద్దతు ప్రకటించారు. లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. రాజ్యసభలో అనుకూల ఓట్లు 128, వ్యతిరేక ఓట్లు 95. ఈ బిల్లుపై విపక్షాల నుండి తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దృఢంగా తన వైఖరిని కొనసాగించింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్, ఈ చట్టం ముస్లింలకు వ్యతిరేకం కాదు అని, ఏ మత విశ్వాసాలనైనా దెబ్బతీయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఈ సవరణ ద్వారా వక్స్ ప్రాపర్టీల నిర్వహణ, పర్యవేక్షణ, పారదర్శకతకు సంబంధించి కొన్ని కీలక మార్పులు చేయబడ్డాయి. వక్స్ బోర్డుల పని విధానంలో సమీక్ష, ఆస్తుల లెక్కల నిర్వహణ, ప్రజల న్యాయబద్ధమైన వినియోగం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. సారాంశంగా, వక్స్ (సవరణ) చట్టం 2025 ముస్లిం మైనారిటీల ఆస్తుల పరిరక్షణను సమర్థవంతంగా చేస్తుందని కేంద్రం పేర్కొంది. అయితే ఈ చట్టంపై సవాళ్లు, చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

## "వేశ్యలు" అంటూ చేసిన
## వ్యాఖ్యలను ఉపేక్షించే పరిస్థితే లేదు

మొదటి పేజి తరువాయి

అమరావతి: రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్ లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని గురించి, అక్కడి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా 'వేశ్యలు' అంటూ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో సాగుతున్న ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. "తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం.రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం ఏంటీ

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి స్పందించారు. ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదని తెలిపారు. కాళేశ్వరంలోని అనేక ప్రాజెక్టుల రీడిజైనింగ్ను కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. త్వరలోనే అన్ని జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు, సూచనలు బయటపెడతా అని చెప్పారు.

### మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై..

కాళేశ్వరం ప్రాజెక్టు అంశం అసలు కేబినెట్ ముందుకే రాలేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కేబినెట్లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏదీ జరగదని గుర్తుచేశారు. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ చర్చించలేదనడం సరికాదని అన్నారు. ప్రాజెక్టు విషయంలో తీసుకున్న ప్రతీ నిర్ణయంపై కేసీఆర్ అందరితో సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రులు తుమ్మల, జూపల్లి, కడియం శ్రీహరిలకు కూడా తెలుసని అన్నారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## విజయవాడలో
## 'సెలూన్ కొనికి' ప్రారంభోత్సవం...

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, యార్లగడ్డ వెంకట్రావు ఇరువురూ సెలూన్ నిర్వాహకులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ లేత నీలం రంగు రౌండ్ నెక్ టీషర్ట్, నలుపు రంగు షార్ట్స్ ధరించి వచ్చారు. ఆయన క్యాజువల్ లుక్ అందరినీ ఆకట్టుకుంది, ట్రెండీగా కనిపించిందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యామిని బాల



బుక్కరాయ సముద్రం ( జనం రిపోర్టర్ ) : ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాద చెదుళ్ళ గ్రామానికి చెందిన అక్కులప్ప కుమారుడు వివాహ నికి మాజీ ఎమ్మెల్యే యామిని బాల హాజరయ్యారు. వధూవరుహాలను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ ఆర్ నారాయణస్వామి బి కే ఎస్ టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్ బికెఎస్ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు ఎస్సైగా పి,నవీన్ కుమార్



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు ఎస్సైగా పి, నవీన్ కుమార్ శనివారం భాద్యతలు చేపట్టారు, జీలుగుమిల్లి స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై వేలేరుపాడు వచ్చినట్లు ఎస్సై తెలిపారు, మండలంలో శాంతి భద్రతలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని,కోడిపంధాలు, పేకాట, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు ఈ సందర్భంగా.

## దళిత మహిళ అంత్యక్రియలకు ఆయుర్వేద వైద్యులు 5 వేల రూపాయలు వితరణ




ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరుమండలంలోని చిడుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన గంట్ల కాంతమ్మ అనే దళిత మహిళ అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందినది. అంత్యక్రియల కార్యక్రమానికి గాను దళిత మహిళ కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 5వేల రూపాయలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్కె షాజహాన్, ఎస్ కే రియాజ్ దళిత నాయకులు మెల్లం నాగేంద్ర పట్రా కిరణ్ పట్రా రమేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేతికందే ఎత్తులో వైర్లు.. స్పందించని విద్యుత్ అధికారులు



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కొంకన్ వాని పల్లి గ్రామంలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని సిపిఐ గ్రామ కమిటీ నాయకులు అంజి, శ్రీను, చిన్నరాజు ఆరోపించారు. ఆదివారం గ్రామంలోని విద్యుత్ వైర్లను పరిశీలించారు. గ్రామంలో గత కొన్ని నెలలుగా చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు ఉన్నా సంబంధిత ఈఈ,ఏ ఈ, లైన్మెన్లు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లపై విద్యుత్ వైర్లు వేలాడుతున్న అధికారులకు పట్టింపులేదని ఆరోపించారు. గ్రామంలోని మొత్తం వార్డుల్లో ఇదే పరిస్థితి ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా ఏఈ సంబంధిత అధికారులు గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను తొలగించాలని లేనిపక్షంలో గ్రామంలో ప్రజల తో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. డి. కుతుబ్ సిపిఐ నాయకులు అంజి, శ్రీను, గొల్ల సూరి, గొల్ల రాము శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు...!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : తేల్చి చెప్పిన తెలంగాణ హైకోర్టు...!హైదరాబాద్ : అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని హైకోర్టు తీర్పు చెప్పింది. ఆపరిచితుడి నుంచి దారినపోయే దానయ్య వరకు ఎవరైనా ఒకరు ఫిర్యాదు చేయవచ్చునని తేల్చి చెప్పింది. అక్రమ నిర్మాణాల బాధితుడే ఫిర్యాదు చేయాలని ఏమీ లేదని స్పష్టంచేసింది. బయట వ్యక్తి అంటే నేరుగా బాధితుడు కాని వ్యక్తి ఫిర్యాదు చేశాక అధికారుల నుంచి స్పందన లేకపోతే హైకోర్టును ఆశ్రయించవచ్చునని చెప్పింది. ఈ మేరకు జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఇటీవల తీర్పు వెలువరించారు. హైదరాబాద్, బేగంపేట బీఎస్ మక్తాలో 400 చదరపు గజాల్లో అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ చేగూరి అనిత ఆండాళ్లు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్, ఆమె కొడుకు 200 గజాల చొప్పున స్థలాలను కొనుగోలు చేసి విడివిడిగా రెండంతస్థుల నిర్మాణాలకు అనుమతి తీసుకుని ఆ తర్వాత 400 చదరపు గజాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి 4 అంతస్థుల నిర్మాణాలకు అనుమతులను సవరించారని న్యాయవాది చెప్పారు. భవన పటిష్టత, వాస్తు వంటి పేరుతో అయిదో అంతస్థు నిర్మించారని వివరించారు. ఆపై క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ ప్రాంతానికి సంబంధం లేని, బాధితుడు కాని నరేందర్ అనే వ్యక్తి పిటిషన్ వేస్తే హైకోర్టు గతంలో ఉత్తర్వులు ఇచ్చిందని, వాటిని రద్దు చేయాలని కోరారు. వాదప్రతివాదనలు విన్న తర్వాత.. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడానికి బాధితుడై ఉండకర్లేదని, ఎవరైనా సంబంధంలేని వ్యక్తి కూడా ఫిర్యాదు చేయవచ్చునని న్యాయస్థానం వెల్లడించింది. పిటిషనర్ చేసుకున్న క్రమబద్ధీకరణ దరఖాస్తుపై ప్రవీణ్‌కుమార్ కేసులో ఇదే హైకోర్టు వెలువరించిన తీర్పులోని మార్గదర్శకాల మేరకు వ్యవహరించాలని జీహెచ్ ఎంసీని ఆదేశించింది. పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ఆడపిల్ల పెళ్లికి అమ్మానాన్నలుగా మాజీ ఎమ్మెల్యే దంపతులు

### అనాధల పాలిట ఆపద్బాంధవుడు - సుంకె రవిశంకర్-దీవెన దంపతులు

### ఆనంద భాష్పాలతో ఆపద్బాంధవుడి ఆశీస్సులు



చొప్పదండ ( జనం రిపోర్టర్ ) : అధికారంలో ఉన్నా లేకున్నా... రాజకీయాలలో ఉనికి ఎలా ఉందో ఏమాత్రం పట్టించుకోకుండా... అనాథల కోసం జీవితాన్ని అంకితమిచ్చిన వ్యక్తి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్."నేనున్నాను" అనే మాటను పలకరించిన రోజు నుండి ఆ మాటకు శాశ్వతంగా కట్టుబడి నిలబడ్డారు. అనాధలు తమ జీవితాల్లో ఓ అన్నగా, ఓ తల్లిదండ్రులుగా ఆయన ప్రేమను పొందుతున్నారు. కరోన సమయం లో సమత మమత ల తల్లి తండ్రులు చనిపోగా వారికి అండగా నిలిచిన రవిశంకర్ వారికి తను జీవితాంతం అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. అధికారంలో లేకపోయిన పదవులు లేకపోయిన తాన మాటకు కట్టుబడి ఉన్నారు. సమత అనే అనాథ యువతిని ఆదరించి,కుటుంబ సభ్యుడిగా నిలబడి ఆమెకు ఇంటిని నిర్మించి ఇచ్చారు. చదువులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లి,సమత పెళ్లి ఆదివారం రోజు ఉండగా ముందు రోజు వెళ్లి అమ్మాయిని తన సొంత కూతురు లాగే పెళ్లి కూతురిని చేసి,ఆనంద భాష్పాలు విడిచారు. ఈ దృశ్యాలు అందరినీ భావోద్వేగాలకు గురిచేసాయి. తీసుకెళ్ళాయి. ఇంతటి నిరంతరమైన ఆదరణ, సేవాభావం నేటి రాజకీయ కాలంలో అరుదైనదే. పండుగ రోజు వారికి కొత్త బట్టలు ఇచ్చి,కుటుంబంతో కలిసి పండగ జరుపుకుంటారు. చిన్న చిన్న విషయాల్లోనూ పెద్ద మనసుతో ముందుంటారు."నేనున్నాను" అన్న మాటను రోజూ ప్రామాణికంగా నిలబెట్టుకుంటూ,అనాథలకు తోడుగా నిలబడుతున్నారు. సుంకె రవిశంకర్ లాంటి నాయకులు,చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే ముద్రను వేస్తారు. చివరిగా సమతను అత్తవారింటికి సాగనంపుతూ..కన్న తల్లిదండ్రుల్లా,ఒక అన్నలా ఆనంద భాష్పాలతో పంపించిన సుంకె రవిశంకర్ దంపతులు పవలువురికి ఆదర్శనంగా నిలిచారు.

## గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన ఎస్సై



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : మండలం పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్ వద్ద శనివారం రోజు సాయంత్రం ఏడు గంటలకు ప్రాంతంలో బొలెరో వాహనం,ద్విచక్ర వాహనం లు డీకొన్నాయి. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్నకొండకి చెందిన ముద్దసాని సంపత్ అనే యువకుడు ప్రమాదానికి గురై గాయపడడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ రెడ్డి సిబ్బందితొ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం పోలీసు వాహనంలో ప్రతిమ హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పోలీసు వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో వైద్యం అందించిన ఎస్సై నరేష్ రెడ్డిని స్థానికులు కొనియాడారు.

## హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీలో శ్రీ ఫిజియోథెరపీ క్లినిక్ ను ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలోని ఎల్లారెడ్డి కాలనీలో ' డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్లినిక్ యజమానులతో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా బొమ్మలు గుడి ఈ ప్రాంతంలో దినదినాభివృద్ధి చెందుతున్న కాలనీలకు సమీపంగా ఉండే విధంగా క్లినిక్ ఏర్పాటు చేశారని,ఈ సదా అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి,డాక్టర్ శ్యామల మరయు బీజేపీ నాయకులు సాయిలు గౌడ్,మోహన్ రెడ్డి, రంగారెడ్డి,వెంకటరమణ గౌడ్,నక్క రాజేష్, కిరణ్ కుమార్,సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధనుగూడాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా: ఆత్రం సుగుణక్క





ఉట్నూర్: ( జనం రిపోర్టర్ ) : ఆదివాసి గూడాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ నార్నూర్ మండలం ధనుగూడ గ్రామస్తులు ఉట్నూర్ లోని క్యాంపు కార్యాలయంలో సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన సుగుణక్క త్వరలోనే పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి చిత్తగూడ నుంచి ధనుగూడ వరకు రహదారి నిర్మాణంతో పాటు మధ్యలో వున్న వాగుపై వంతెన నిర్మాణం, గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. వర్షాకాలం నేపత్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామస్తులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్

## వికారాబాద్ పట్టణ ప్రాంతంలో ఎక్కడి చెత్త అక్కడనే....

### వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..!!

### విజృంభిస్తున్న మలేరియా, డెంగీ రోగాలు క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టని కమిషనర్..!!

### మెరుగు పడని చెత్త సేకరణ

### జిల్లా కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కేంద్రంలో పేరుకున్న చెత్త కుప్పలు పట్టించుకోని సంబంధిత అధికారులు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులలో చెత్త పేరకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నుండి వచ్చే దోమలతో డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను చెత్త నుంచి విముక్తి కల్పించాలని వాపోతున్నారు. రోజు చెత్త బండి వస్తూనే ఉంది కానీ.. సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పక్కన ఉన్న చెత్తను తొలగించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసిన చెత్త పేరుకపోయి ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, వంటి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని వికారాబాద్ మున్సిపల్ ప్రజలు వాపోతున్నారు. వికారాబాద్ మున్సిపల్ కు ఏమైంది..? ప్రతి మున్సిపల్ వాసి మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరకపోతున్న వ్యర్థాలు. దాడి చేస్తున్న దోమలు. విజృంభిస్తున్న రోగాలు.. కుక్కల సర్వవిహారం.. తడి పొడి చెత్త సేకరణల వైఫల్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే వికారాబాద్ మున్సిపల్ ప్రతి అంశంలోను నిర్లక్ష్యం... అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గాడి తప్పిన పాలన. 50 వేల పైగా ఉన్న ప్రజలకు మున్సిపల్ పరిధిలో సేవలు సకాలంలో అందడం లేదు. క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -దశాబ్ద కాలం తర్వాత పేదోడి సొంతింటి నిర్మాణం

### -అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



వరంగల్ ( జనం రిపోర్టర్ ) : పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుంది, దశాబ్ద కాలం తర్వాత పేదోడు సొంతింటి నిర్మాణాలు చేపడుతున్నాడు, అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 3,6,7,17,19,22,24, వార్డులతో పాటు పలు వార్డుల్లో నేడు ఆదివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజలు చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని ఆయన కొనియాడారు. పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని 5లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ కుటుంబ పార్టీ పేదోడి ఇంటి కళను నెరవేర్చలేక నిర్వీర్యం అయిందన్నారు గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మించలేక పోయారన్నారు, నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుటకు సిద్ధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు, అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



హౌసింగ్ డిఈ విష్ణువర్ధన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, గంధం నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, బీరం భరత్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతరాబోయిన చంద్రమౌళి, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, మాజీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ,16వ వార్డు ఇంచార్జ్ భాణాల శ్రీనివాస్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, ఎడ్ల ప్రతాప్ రెడ్డి, కోల వెంకటేశ్వర్లు, 7వ వార్డు మోతే సంపత్ రెడ్డి, దండెం రతన్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత్తమ్, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, ఆంగోతు బాలు, సంగెపు తేజ,మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరి సార్ ఇచ్చిన హామీని నెరవేర్చండి




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే రాఘవ అభినందనలు తెలిపారు. ఆదివారం ఆయన అమరచింత పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎస్ఎఫ్ఐ మండల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅమరచింత మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అమరచింత మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం రాఘవ మాట్లాడుతూ అమరచింత మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులపై చదువుల కోసం సుదుర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది పేద విద్యార్థులు సుదర ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతూ ఆర్థిక భారంతో మధ్యంలో చదువులు మానేస్తున్నారని అమరచింత మున్సిపాలిటీకి కేంద్రంలో అన్ని ఉండి అల్లుడి నోట్లో శని అనే తీరులో జూనియర్ కళాశాల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మండల పరిధిలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉండగా ప్రతి సంవత్సరం దాదాపు 500 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ చదివేందుకోసం మహబూబ్నగర్ వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణాలకు వెళుతున్నారు చాలా మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఇతర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే చదువులు ఆపేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అమరచింత మండలం కేంద్రం గా ఏర్పాటు సంవత్సరాలు గడుస్తున్నా జూనియర్ కళాశాల లేకపోవడం దారుణమని అన్నారు విద్యార్థులు ఇబ్బందుల గురించి ప్రభుత్వం స్పందించి అమరచింత మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించి అమరచింత జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే కాలేజీ ఏర్పాటు కు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్, రమేష్, మండల్ నాయకులు రాము , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి లి కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలి:ఏఐటీ యూసి డిమాండ్







వేలేరుపాడు: ( జనం రిపోర్టర్ ) : ఏఐటీయూసి కార్యక్రమాన్ని కన్నాయిగుట్ట గ్రామంలో స్కీమ్ వర్కర్ల మండల సదస్సును వెంకటేశ్వరమ్మ, రేవతిల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, స్కీమ్ వర్కర్ల రాష్ట్ర నాయకురాలు జె.లలిత, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, బుచ్చిబాబు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజమ్మ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం ధారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే మహిళలు, స్కూల్ స్వీపర్సు మొదలైన వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 32000 ఇవ్వాలన్నారు. స్కీం లో పనిచేసే మహిళా కార్మికులకు, కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ గ్రాడ్యుడిటీ ఇన్సూరెన్స్,సౌకర్యాలు లేక, నెల,నెల గౌరవ వేతనాలు బిల్లులు రాక, కుటుంబ నిర్వహణ, సెంటర్ల నిర్వహణ నిర్వహించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. లేకుంటే పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమ్మెలో దేశంలో ఉన్నటువంటి అన్ని స్కీం వర్కర్లందరూ పాల్గొంటారని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన పథకము స్కూల్ స్వీకర్స్, లక్షలాదిమంది కార్మికులందరూ, పూర్తి స్థాయిలో సమ్మెలో పాల్గొనటానికి సన్నతమవుతున్నామన్నారు. ప్రభుత్వం ముందుగానే ఈ సంఘాల నేతలను పిలిపించి వీరి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమ్మెలో పాల్గొన్న అనంతరం, రంగాలవారీగా సంఘాల వారీగా, తీవ్రతరమైన పోరాటానికి సిద్ధమవుతున్నామని, స్కీ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం అనంతరం స్కీం వర్కర్ల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ వివరాలు కన్వీనర్ గా కౌలురి సైదా కో కన్వీనర్లు సిహెచ్ రమాదేవి, కె వెంకటలక్ష్మి కె కుమారి సీతామహాలక్ష్మి డి రేవతిలను ఎన్నుకున్నారు. అలాగే మరో 20 మందినీ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారుగా కారం, ధారయ్యను న నియమించారు.ఈ కార్యక్రమం లోజీ, వెంకటేశ్వరి, పి రమ, ఎన్ వెంకమ్మ, పి,లీలావతి, భద్రమ్మ, నాగమణి,వెంకటలక్ష్మి, రాజేశ్వరి,యమున, సీత, శ్రీకాంత్, శారద, వేణు,చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ జిల్లా మహాసభల గోడ పత్రిక విడుదల




మదనాపురం/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రద చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అరుణకుమార్, కోశాధికారి సి రాజు పిలుపునిచ్చారు. మహాసభలకు సంబదించిన గోడ పత్రికను మదనపూర్ మండలం దుప్పల్లి గ్రామా%శీ%లో బీడీ ఫ్యాక్టరీ ల దగ్గర ఆదివారం కార్మికులతో కలిసి విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా కోశాధికారి రాజు మాట్లాడుతూఉమ్మడి జిల్లా లోనే అమరచింత కార్మిక ఉద్యమాలకు పోరాటాలకు కేంద్రంగా నిలిచింది. కార్మిక వర్గ నాయకత్వం ఇక్కడ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోని జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్మిక రంగాలకు విస్తరించడానికి దోహద పడ్డాయి గత 4 దశ బ్దాలుగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో అనేక రంగాలకు విస్తరించి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ రంగాల కార్మికుల్ని కూడగట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు సమ్మెలు చేసి కార్మిక వర్గానికి అండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించింది. కార్మిక నాయకులపై, సంఘ%శీ% పై పోలీస్ నిర్బంధాలను, అక్రమ కేసులను, యాజమాన్యం దౌర్జన్యలను ఎదుర్కొనది. ఎన్ని కష్టాలు వచ్చిన కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిలబడ్డది. దేశంలో వస్తున్న మార్పులు సైద్ధాంతికంగా పరిష్కరించడంలో వెనుకబడి, అతివాద ఆలోచనలు కలిగి ఉండడం వల్ల ఐఎఫ్టియు ను వదిలి పెట్టడం జరిగింది. వివిధ రాష్టాలలో టి యు సి ఐ నిర్మాణమై కార్మికులకు నాయకత్వం వహిస్తూ రిజిస్ట్రేషన్ కలిగిఉన్నది. టి యు సి ఐ లో విలీనం కావడం జరిగింది. అందులో భాగంగానే విలీన సభలు జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించాము. వనపర్తి జిల్లాలో బీడీ, భవననిర్మాణం, గ్రామ పంచాయతీ, రైస్ మిల్, గ్రామీణ హమాలీ,మార్కెట్ హమాలీ, మిషన్ భగీరథ, ఐస్ క్రీమ్, కేజీబీవీ మధ్యాహ్న భోజనం, ఆటో మోటార్స్, షాప్ వర్కర్స్, వెల్డింగ్ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ తో పాటు వివిధ రంగాలలో పని చేసే కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి జిల్లాలో కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం, వేతనాల పెంపు కోసం, కూలీల పెంపు కోసం, కార్మిక హక్కుల కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర మాకు ఉన్నది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తున్న టి యు సి ఐ కి ఉన్నది.కనుక జూన్ 11న అమరచింత పట్టణంలో జరిగే జిల్లా మహాసభలకు జిల్లా లోని బీడీ కార్మికులు, మిగతా అన్ని రంగాల కార్మికులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబానికి పెద్ద పండగ

తాజా మాజీ ఉపసర్పంచ్ శిరీష ప్రకాష్ గౌడ్



చిగురుమామిడి(జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లాచిగురుమామిడి మండలం ముదిమానిక్యం గ్రామములో పదహారు మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా తాజా మాజీ ఉప సర్పంచ్ ముంజ శిరీష ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తుందని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని అన్నారు. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం అర్హులైన పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఈ ఇంటి నిర్మాణం వారి కళలను సహకారం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అర్హత గల నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబానికి నేడు పెద్ద పండుగ అయిందని అన్నారు. ఇంకా రెండో విడత. మూడో విడతలో ఇందిరమ్మ ఇండ్లు త్వరలో నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కులము. మతము.పార్టీ అని చూడకుండా ప్రతి కుటుంబము సమాజంలో గౌరవంగా బ్రతకాలని చూస్తుందన్నారు. ఇది పేదల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రభుత్వమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ బస్టాండ్ దగ్గర నూతనంగా రాయల్ కేఫ్ ను ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్):వికారాబాద్ పట్టణంలో బస్టాండ్ దగ్గర ఆదివారం రాయల్ కేఫ్ ను వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డిప్రారంభించిన రూఆయన మాట్లాడు ప్రజలకు అన్ని విధాలుగా టి,కాఫీ, బిస్కెట్, బ్లాక్ టి, లేమాన్ టి మసాలా టి. వాటమిలన్, ముస్కు మిలన్, క్రాప్స్, బ్లాక్ క్రాప్, ఆరంజి, జ్యూస్ లు అందిచల్లన్నారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ మురళి, శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ రవి తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి జూనియర్(జనం రిపోర్టర్):మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి మంత్రి కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సాయంత్రం పాత బస్టాండ్ లో సంబరాలు జరుపుకున్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉండడంతో పార్టీ అధిష్టానం తనకు సముచిత న్యాయం కల్పించిందని పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ లచ్చన్న, మండల అధ్యక్షులు దాసు సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి దేవరకొండ మోహన్ అన్నారు. బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి మంత్రి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ గౌడ్, బీసీ రెడ్డి, రవికాంత్, కురుమన్న, పెద్ద బాలరాజు తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జే ఈ ఈ ర్యాంకర్ ను సన్మానించిన కెవిపిఎస్ నాయకులు



**అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్): జే ఈ ఈ మెయిన్ అడ్వాన్స్ లో 412.ర్యాంకర్ సాధించిన విద్యార్థి సంపత్ కుమార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఇ శ్యాంసుందర్ ఆదివారం పట్టణం లో సంపత్ కుమార్ ను సన్మానించారు. అమరచింత లోని 4వ దళిత పేద కుటుంబం లో జన్మించిన సంపత్ కుమార్ ఈనెల 2 న వచ్చిన జే ఈ ఈ మెయిన్స్ అడ్వాన్స్ లో ఎస్సీ క్యాటగిరి అలిండియా ర్యాంక్ లలో భాగంగా 412.ర్యాంక్ సాధించి ఐఐటి కి అర్హత సాధించారు. ఐఐటీ కి అర్హత సాధించిన%శీ%దుకు గర్వ కారణమని కొనియాడారు. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు అజయ్ భక్తరాజు అరుణ్. తల్లి దండ్రులు చిన్న బాలరాజు లత పాల్గొన్నారు.**

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం:(జనం రిపోర్టర్): రామగుండం:జూన్ 08.ఆదివారం పాలకుర్తి మండలంలోని ఈసాలతకల్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వారి సతీమణి, మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..."డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి, సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.."అంబేద్కర్ గారి విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి, యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈసాలతకల్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## రెవెన్యూ మేళా నిర్వహించిన రామగుండం నగర పాలక సంస్థ...




రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జూన్ 08. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ మేళా నిర్వహించారు. తమ నివాసం వాణిజ్య కేటగిరీలోకి చేర్చినందున పన్ను ఎక్కువగా వస్తుందని కొందరు, ఆస్తి పన్నుకు సంబంధించి కొలతలు సవరించి పన్ను తగ్గించాలని , పేర్లలో అక్షర దోషాలు సరి చేయాలని మరికొందరు ఈ మేళాలో దరఖాస్తులు




సమర్పించారు. ఈ మేళాలో స్వీకరించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) ,కమీషనర్ అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని నగర పాలక సంస్థ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్,రవితేజ, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్):మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడం పట్ల ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ రహమతుల్లా తులసిరాజ్ యాదవ్ పరమేష్ నల్గొండ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గాంధీ పవన్ వద్ద మంత్రి వాకిటి శ్రీహరిని నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సముచిత న్యాయం కల్పించారని అన్నారు. అనంతరం మంత్రి వాకిడి శ్రీహరిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వాకిటి శ్రీహరి మంత్రి కావడంతో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీహరిని సన్మానించిన వారిలో ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రి వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం:జనం రిపోర్టర్:హసన్ పర్తి:తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య 'పత్రిక సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి వివేక్ వెంకటస్వామి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ లకు కూడా మంత్రి పదవి,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాజభద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయానికి కొదవలేదని మరోసారి రుజువైందని అన్నారు.సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.

## కళాకారుని ఆత్మీయంగా సన్మానించిన ఆర్జీ2 కళాకారులు....



రామగుండం::జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 08. ఆర్జీటూ ఏరియా జీడికే ఓసిపి త్రి లో ఈపీ ఫిట్టర్ గా పనిచేస్తూ, ఇటీవల కారుణ్యంద్వారా ఉద్యోగ విరమణ పొందిన ఈపీ ఫిట్టర్ హార్మోనిస్టు గాయకులు జెట్టి మల్లేష్ రావు దంపతులను, ఆర్జీటూ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 8వ. కాలనీలోని సింగరేణి సి.ఈ.ఆర్ క్లబ్బులో శాలువా, పూలదండలు సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించినారు.జెట్టి మల్లేష్ రావు కీబోర్డు ప్లేయర్ గా హార్మోనిస్టుగా సింగరేణి జయంతి వేడుకలు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, రక్షణ నాటికలు, సింగరేణి అంతర్గత సాంస్కృతిక పోటీలలో పాల్గొని గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో రాణిస్తూ ఉత్తమ కళాకారునిగా పేరుగాంచినారు. సింగరేణి కంపెనీలో ఫిట్టర్గా 38 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పని చేసి కంపెనీకి సేవలుఅందించారు . తోటి ఉద్యోగి సేవలను గుర్తించి సింగరేణి కళాకారుల సంక్షేమ సంఘం ఆర్జీ టు ఆధ్వర్యంలో మల్లేష్ సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించినారు.ఆర్ జి టు కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సయ్యద్ హమీద్, ప్రధాన కార్యదర్శి బొంబకు రాకేష్, సహాయ కార్యదర్శి బోయిని రాజారాం, కోశాధికారి గీసల రామారావు, ప్రచార కార్యదర్శి తాళ్లపల్లి నారాయణ, సహాయ కార్యదర్శి కోల కృష్ణస్వామి, గద్దల నరసింహ క్లబ్ సెక్రటరీ, పిడుగు రమేష్ జిమ్ ఇన్చార్జి, ఆకుల సూరయ్య, డాన్స్ మాస్టర్ ప్రశాంత్, చిన్నారి నృత్య కళాకారులు, మల్లేష్ రావు కుమారుడు- కోడలు జెట్టి గిరిధర్ దంపతులు కూడా పాల్గొన్నారు.ఉద్యోగ విరమణ పొందిన జెట్టి సునీత మల్లేష్ రావు దంపతులకు అందరూ శుభాకాంక్షలు అందజేసారు .

## ఈఏపీసెట్ ఫలితాల్లో వడ్లమూడి విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం



పొన్నూరు జూన్ 8. జనం రిపోర్టర్:ఈఏపీసెట్ ఫలితాల్లో గుంటూరు జిల్లాలోని చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కాలేజీకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అందరికంటే ముందు వరుసలో నిలిచారని విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త గుడిమెళ్ల శ్రీకూర్మనాథ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త గుడిమెళ్ల శ్రీకూర్మనాథ్ మాట్లాడుతూ వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన ఎం. ఉమేష్ నారాయణన్ (347), ఎస్ డీ అర్షద్ ( 565), వై. విష్ణు కార్తీక్ (613), ఎస్. ప్రేమ్ సాగర్ ( 635), ఎస్ కే ఎమ్రోజ్ (736), వీ. యశ్వంత్ మణికంఠ (883), ఎం. కవిత ( 2735), జీ వీ ఏ. తేజస్వి ( 3008), విద్యా కళ (3415) ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. 1000 లోపు ర్యాంకులు 6 మంది విద్యార్థులు, 5000 లోపు ర్యాంకులు 25 మంది విద్యార్థులు, 10000 లోపు ర్యాంకులు 48 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల నుంచి ఈఏపీసెట్ కు హాజరైన విద్యార్థులందరూ ర్యాంకులు సాధించారని తెలియజేసారు. ప్రణాళికబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వెల్లడించారు. 48 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులతో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.మోహన్‌రావు, వై.వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ అవార్డుకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ విద్యార్థినిలు





నందలూరు, :జనం రిపోర్టర్:ంరాష్ట్ర ప్రభుత్వం 2024 - 25 విద్యా సంవత్సరం లో భాగంగా మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ లో గల సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు హుమేరా తబసుమ్, మొహమ్మద్ సుమీయాబేగ్ లు ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ భూమన శివశంకర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన విద్యార్థినిలను ప్రధాన ఉపాధ్యాయురాలు కమల మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ మారమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయభాస్కర్ రెడ్డి

:జనం రిపోర్టర్:ంమండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ మారమ్మ తల్లి అమ్మవారిని మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయ భాస్కర్ రెడ్డి స్థానిక వైఎస్ఆర్సీపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువతో సత్కరించి సన్మానించారు. అనంతరం మారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నాయన పల్లి అనుదీప్ జయ సింహ, కోఆప్షన్ సభ్యులు కలీం, వార్డు మెంబర్ ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి (ఆర్టిసి) గంగి రెడ్డి కుమారులు మధుసూదన్ రెడ్డి, చింటూ రెడ్డి, దుర్గారెడ్డి,హరిబాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి, దండు నాగేశ్వరావు, శ్రీను, మండల వైయస్సార్సీపి మహిళ అధ్యక్షురాలు మాధవి, వాణి ,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.... రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం::జనం రిపోర్టర్:ంరామగుండం:జూన్ 08. మనమంతా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాల తక్కల్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , వారి సతీమణి మనాలి ఠాకూర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తథాగత భగవాన్ బుద్ధ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి, బౌద్ధ ఉపవాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి , పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి ఇంట్లో అంబేద్కర్ చిత్రపటం ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను అనుసరిస్తూ స్వేచ్ఛ వాయువులు పీలుస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను అనుసరిస్తూ పాలన చేస్తున్నామన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు 200యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తూ సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా అంబేద్కర్ చూపిన రాజ్యాంగం బాటలో నడుస్తున్నామని తెలిపారు. బౌద్ధాన్ని స్వీకరించి భారత్ దేశం శాంతియుతంగా ఉండాలని అంబేద్కర్ కోరుకున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంబేద్కర్ విగ్రహాలు కేవలం వాడకు ఊర్లకు మాత్రమే పరిమితం కాకూడదని, ప్రతి ఇంట్లో అంబేద్కర్ విగ్రహాలు పెట్టుకోవాలని, అందుకు మనం గర్వపడాలని అన్నారు. అలాగే మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు."అంబేద్కర్ విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు. ఈసాల తకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు గాలి పెల్లి దుర్గయ్య పంచశీల జెండాను ఆవిష్కరించి, గ్రామంలోని ప్రధాన రహదారిలో జై భీమ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కళాబృందం నిర్వహించిన ఆటపాటలు ప్రజలను అలరించాయి. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం , ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్, విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాసు, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్, మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జే బీ రాజు, బిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, దుర్గం కుమార్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు గాలిపల్లి దుర్గయ్య, సభ్యులు రెడ్డపాక రాములు, గాలిపల్లి వెంకటస్వామి, కాంపల్లి రాజలింగు, ఎస్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్ ,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయనీ కామెర పద్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు



నందలూరు, :జనం రిపోర్టర్:ంమండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లి శ్రీరామ్





నగర్ లో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం యల్లటూరు శ్రీనివాసరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు , గ్రామ ప్రజలు, జనసేన నాయకులు సాధర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెందుర్తిలో, మృతి దేహం



:జనం రిపోర్టర్:ంముదపాక జగనన్న కాలనీలోఇంటి నిర్మాణం కోసం వేసిన కాంక్రీట్ పిక్క కుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం...జగనన్న కాలనీ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కాంక్రీట్ పిక్క కుప్పలో మృతదేహం లగ్జం కాగ ఘటనా స్థలం చేరుకున్న పెందుర్తి పోలీసులు క్లూస్ టీం. మృతుడు విజయనగరం జిల్లా నల్లబంద గ్రామానికి చెందిన పక్కి సూరి (50) గా గుర్తించిన స్తానికులు సూరి గత మూడు రోజుల నుండి కనబడలేదని చెప్తున్న స్థానికులు, కుటుంబ సభ్యులు ఈ రోజు కాంక్రీట్ పిక్క కుప్ప నుండి దుర్వాసన రావడంతో స్థానికులు జెసిబి ద్వారా పిక్క పై భాగాన్ని తొలగించగా బయటపడ్డ మృతదేహం సమాచారం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకని ఆధారలు సేకరిస్తున్నారు..కాంక్రీట్ పిక్క మీద రాత్రి సమయంలో వ్యక్తి పడుకొని ఉంటుండగా లారీతో వెనుక నుండి పిక్కని అన్లోడ్ చేసి ఉండొచ్చన్న అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు

## పొన్నూరులో ముమ్మరంగా వాహనాలు తనిఖీ..



పొన్నూరు జూన్ 8 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్లో అర్బన్ సీఐ వీరనాయక్, ఎస్ఐ శ్రీహరి పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్ లేని, లైసెన్సు లేని, స్పీడ్ డ్రైవింగ్ ,మద్యం సేవించి ,ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసు%శీ% విధించారు. ట్రాఫిక్ నిర్బంధంలో పాటించని వాహన చోదకులకు భారీ అపరాధ రుసుంతో పాటు జైలు శిక్ష విధిస్తామని అర్బన్ సీఐ వీరనాయక్ హెచ్చరించారు.

## పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక... తమ పార్టీ ఉనికి కోసమే చౌకబారు ఆరోపణలు... మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.



చిగురుమామిడి(జనం రిపోర్టర్): తమ పార్టీలో ఉనికిని కాపాడుకునేందుకే ప్రతిపక్ష పార్టీలు పాట్లు పడుతున్నాయని, ధర్నాలకు దిగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పత్రికా సమావేశంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకుర్ రవీందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజలు ప్రజా సంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో లేని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి ఒక్క పక్కా ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, దత్తత గ్రామము చిన్న ముల్కనూర్ లో 247 ఇండ్లు, హుస్నాబాద్ లో 200 ఇండ్లు కలిపి నియోజక వర్గములో 450 మాత్రమే ఇచ్చారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయించారని, ప్రతి ఇంటికి 5లక్షల రూపాయలు ఇస్తారన్నారు. మండలంలో నిరుపేదలై అర్హులైన 305 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలిచ్చారు. మంజూరులో ఎలాంటి అవకతవకలు జరిగలేదని, గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి మండలంలో నాలువేల పైచిలుకు అర్హుల జాబితాను ఎంపిక చేశారన్నారు. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ లను కనుమరుగు చేసిందన్నారు. బీసీ బంధు, దళిత బంధు పేరుతొ బడుగు బలహీన వర్గాలను మోసం చేసిందన్నారు. కొద్దిపాటి బీసీ బంధు యూనిట్లలో, సీఎంఆర్ఎఫ్, దళిత బంధు పేరుతొ పైసలు దండుకున్నారన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే 1200 కోట్లు కేటాయించారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అవినీతికి, అవకతవకలకు తావులేకుండా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారన్నారు. గతములో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కమిషన్లు వసూలు చేశారని, ఆధారాలతో నిరూపిస్తామని, కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడినట్లైతే నిరూపించాలని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు చేస్తున్నామన్నారు. ఈ పత్రికా సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, యువజన అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మండల నాయకులు పూల లచ్చిరెడ్డి, పూదరి వేణుగోపాల్, అందె సురేష్, గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం, మార్క రాజు, కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల రమేష్, దేవేందర్ రెడ్డి, చెందబోయిన రాజు, అనువోజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రాజ్యం కోసం పోరాడుదాం....

## కార్మిక ఉద్యమాలను మరింతగా బలోపేతం చేద్దాం....

## టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పిలుపు...




రామగుండం:జనం రిపోర్టర్:ంరామగుండం:జనం రిపోర్టర్ గోదావరిఖనిలో (కామ్రేడ్ యు రాములు స్మారక ప్రాంగణం) లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ పెద్దపెల్లి జిల్లా మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభం కంటే ముందు పోచమ్మ గుడి వద్ద నుంచి ప్రెస్ క్లబ్ వరకు కార్మిక ప్రదర్శన కొనసాగింది. అనంతరం టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మహాసభ జెండాను ఆవిష్కరించడం జరిగింది. టియుసిఐ మహాసభలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం



పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో నలభై మూడు కోట్ల మంది కార్మిక వర్గాన్ని కట్టు బానిస గా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తున్నది, అందులో భాగంగానే కార్మిక చట్టాలను మార్చింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై సైతం దాడిని కొనసాగిస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, పేదరికం నిరుద్యోగాన్ని ఆకలి చావులను మోడీ ప్రభుత్వం పెంచుతున్నది. రాజ్యాంగ సంస్థలను సైతం కుటిల బుద్ధితో నిర్వీర్యం చేస్తున్న వాస్తవాలను కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి, కార్మిక రాజ్యం కోసం కార్మికులంతా పోరాడాలి, కార్మికోద్యమాలను మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది అని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసం ఇచ్చిన సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటూ ఉత్తర కుమారుడిలా ప్రగల్భాల్ పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 73 కనీస వేతనాలు జీవోలను గెజిట్ చేయకుండా అడ్డుపడుతున్నాడు. గత ప్రభుత్వ విధానాలను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తూ పరిశ్రమ అధిపతులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. వీటి పైన కార్మిక వర్గం మరింత చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జరుగుతుంది. బూటకపు ఎన్కౌంటర్ల పేరిటా దేశంలో మారణ హెూమాన్ని సృష్టిస్తున్నది. ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి కనీసం శవాలను సైతం ఇవ్వకుండా, అత్యంత హీనంగా వ్యవహరిస్తున్నారు. ఎన్కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలలు కన్న తెలంగాణ సమాజం మరో దఫా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, మంచిర్యాల జిల్లా పార్టీ కార్యదర్శి జాడి దేవరాజ్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, గూడూరు వైకుంఠం, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కలవల రాయమల్లు, బుషిపాక దేవయ్య, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, జి నరేష్, కోడిపుంజుల లక్ష్మి, మాటేటి పోషం చిలక రాజు, తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు, తోపాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్రీ తేజాస్ స్కిన్ మెడ్ క్లినిక్ వారి నూతన బ్రాంచ్ ప్రారంభం ..




పొన్నూరు జూన్ 8 .జనం రిపోర్టర్: గుంటూరు లక్ష్మీపురంలోని స్వాతి షాపింగ్ మాల్ ఎదురుగా డాక్టర్ శ్రీ తేజాస్ స్కిన్ మెడ్ క్లినిక్ వారు తన ఐదవ బ్రాంచ్ ను స్కిన్ మెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ తేజాస్ స్కిన్ మెడ్ క్లినిక్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభం అయింది . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం స్కిన్ మెడ్ ఫ్రాంచైజీ పార్టనర్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో స్కిన్ మెడ్ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ తేజ మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ప్రతి క్లినిక్ బ్రాంచ్ లో మేము అడ్వాన్స్ డ్ టెక్నాలజీ తో అంతర్జాతీయ నైపుణ్యం కలిగిన వైద్యులతో అన్ని రకాల స్కిన్ మరియు హెయిర్ సమస్యలకు సంబంధించిన వైద్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.స్కిన్ మెడ్ క్లినిక్ నూతన ప్రారంభం సందర్భంగా కస్టమర్లకు మొదటి వారం రోజుల పాటు ఓపీ సేవలను ఉచితంగా అందిస్తున్నామని కావున గుంటూరు మరియు పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీతేజ తెలిపారు . అనంతరం గుంటూరు స్కిన్ మెడ్ ఫ్రాంచైజీ పార్టనర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ గుం

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

# ముగ్గులు పోసి కొబ్బరికాయ కొట్టిన స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



హసన్ పర్తి మండలం :జనం రిపోర్టర్:ం హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ధన్నపేట శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ ఆధ్వర్యంలో జయగిరి. గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో ఈరోజు ముగ్గు పోసి.కొబ్బరికాయ కొట్టి. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం స్పెషల్ ఆఫీసర్



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లకు గాను హసన్ పర్తి మండలంలో 290 మంది అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు పత్రం ఇవ్వడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తర్వాత రెండవ విడతగా మరి కొంతమందికి ఇల్లు లేని వారికి కట్టిస్తామని ఎవరు తొందరపడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిఇ సిద్ధార్థ నాయక్, గ్రామ కార్యదర్శి రవి గౌడ్, హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, కాంగ్రెస్ నాయకులు రేనుకుంట్ల అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గీకురు కోమల గట్టు స్వామి, కసర బోయిన సునీత సుభాష్ యాదవ్, సంతోష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్సీ సెల్ అధ్యక్షులు రేనుకుంట్ల ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షులు పిట్టల రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తోపల రమేష్, జనగాని రమేష్ గౌడ్, దండ బోయిన రవీందర్, మోటపోతుల రాజు, పంజాల సాంబరాజు,గీకురు రమేష్, మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి,గొర్రె సతీష్, పొగుల రాజ్ కుమార్, లబ్ధిదారులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్లు ప్రారంభించిన తెదేపా నేతలు..



పొన్నూరు జూన్ 8. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని మాచవరం గ్రామంలో ఆదివారం మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ .11.40 లక్షలతో సీసీ రోడ్డు కూటమి శ్రేణులు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు , మండల అధికారులు పాల్గొన్నారు.

## ఆధ్వర్యంలో ప్రపంచ ప్రార్థన దినోత్సవ ఆరాధన...







గుంటూరు జిల్లా:జనం రిపోర్టర్:ం పొన్నూరు పట్టణం పాత పొన్నూరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం ప్రపంచ ప్రార్థన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్స్ యూనివర్సల్ క్రిస్టియన్ ఫెలోషిప్ (%జూబఎట%) మరియు ప్రార్థనా వీరుల సహవాసము పొన్నూరు - నిడుబ్రోలు ఆధ్వర్యంలోప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ప్రార్థనా వీరుల సహవాసము పొన్నూరు - నిడుబ్రోలు ప్రెసిడెంట్ పాస్టర్ చౌదరి వాక్యోపదేశం చేస్తూ ప్రపంచ ప్రార్థన వీరుల దినోత్సవంగా ఈరోజును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ విశ్వాసులు ప్రభువైన ఏసుక్రీస్తు ఆరాధించటం జరుగుచున్నదని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ పొలేసు , షాలిని గారు క్రైస్తవ విశ్వాసులు, వివిధ క్రైస్తవ సంఘాల వారు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన పెద్ద వృక్షాల తొలగింపుతో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయాలు లేకుండా చేసిన

# చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ .



చాట్రాయి,(జనం రిపోర్టర్): చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో పెద్ద పెద్ద గాలులు వర్షము కారణముగా ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం పోలీసులు ప్రజా సేవలో ముందంజ చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ యొక్క ఆధ్వర్యములో వృక్ష తొలగింపు ప్రత్యేక కార్యాచరణ పోలవరం గ్రామ ప్రాంతంలో పెను గాలుల వలన, వర్షాల తర్వాత రోడ్డుపై పడి పోయిన పెద్ద వృక్షాలు ట్రాఫిక్ మరియు ప్రజల భద్రతకు ప్రమాదకరమైన పరిస్థితిని గమనించిన వెంటనే ఎస్ఐ రామ కృష్ణ జె. సి .బి లతో వృక్షాలను తొలగించినారు.



ప్రజల ఇబ్బందులను గమనించిన చాట్రాయి పోలీసు అధికారులు సదరు ప్రాంతంలో రోడ్డు ను ఇతర డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయం చేసుకుని వృక్షాలను తొలగించినారు.వృక్షాలను తొలగించడంతో పాటు, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకున్న చాట్రాయి పోలీస్ సిబ్బంది.ఈ సమస్య తీవ్రతను గమనించిన వెంటనే పోలీసు అధికారులు రోడ్డుకు అడ్డంగా పడి ఉన్నటువంటి చెట్లను తొలగించిన విషయంలో ప్రజలు పోలీస్ సిబ్బందిని అభినందించినారు.

## ఖాసీం వృద్ధాశ్రమం లో

## యోగ క్లాసులు నిర్వహించిన యోగ గురూజీ గాడిపర్తి సీతారాం.








జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జూన్ 8 : యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ, నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య వారి ఆదేశానుసారం అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామం లో ఆదివారం రోజున తహశీల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యం లో తహశీల్దార్ కార్యాలయ అధికారి రాములు వారి పర్యవేక్షణ లో ఖాసీం వృద్ధాశ్రమం లో గల వృద్ధులకు యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు, డాక్టర్.పి. రజనీ ప్రియ వారి సౌజన్యంతో యోగా క్లాసులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ భారతదేశ వారసత్వ సంపద అయినా యోగా ను సమాజం లోని ప్రతి వర్గానికి చేరువ చేసేందుకు రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆయుష్ శాఖ , వయో వృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, సంయుక్తంగా ఆదివారం రోజు న ఖాసిం వృద్ధాశ్రమం లో వృద్ధులకు యోగ శిక్షణ జరిగింది. వృద్ధులకు యోగా గొప్పతనాన్ని తెలియజేసి తేలికగా ఉన్న వ్యాయామ ఆసనాలు, ప్రాణాయామం ,ధ్యానం నేర్పించడం జరిగింది. 25 మంది వృద్ధులు యోగ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నందిగామ మండలం తహశీల్దార్ కార్యాలయం అధికారి శ్రీరాములు, యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్. కృష్ణ మోహన్, డాక్టర్. కవిత , యోగ గురూజీ గాడిపర్తి సీతారాం , డాక్టర్. రజిని ప్రియ, తహశీల్దార్ కార్యాలయం వీ.ఆర్.ఓ. , ఖాసీం వృద్ధాశ్రమం సెక్రటరీ యస్.కె., కరిముల్ల, ఇతర అధికారులు , సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# పోతనపల్లిలో పిడుగుపడి మహిళ మృతి



చాట్రాయి, (జనం రిపోర్టర్): చాట్రాయి మండలం పోతనపల్లి కి చెందిన అబ్బ దాసరి శాంతకుమారి (45) పిడుగు పడి మృతి ఆదివారం శాంత కుమారి తమ్మిలేరు రిజర్వాయర్ వద్ద గేదెలను కాస్తూ ఉండగా ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురవడంతో పిడుగు పడి అక్కడికక్కడే మృతి సమాచారం తెలుసుకున్న చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ దర్యాప్తు చేపట్టారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# ట్రంప్ శాంతిమంత్రం

## (విశ్లేషణ)

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి ఎవరి అంచనాలకూ అందకూడదన్న సంకల్పంతో ఉన్నట్టు కనబడుతోంది. సరిగ్గా నెల్లాళ్ల క్రితం ఆయన ఇరాన్‌పై ఆంక్షల తీవ్రతను పెంచారు.అంతే కాదు... తనను చంపటానికి ప్రయత్నిస్తే ఇరాన్ తుడిచిపెట్టుకుపోతుందని తీవ్రంగా హెచ్చరించారు. తనకేం జరిగినా వెనువెంటనే ఇరాన్‌పై దాడి చేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చానన్నారు. నాలుగు రోజుల క్రితం ఆయన హఠాత్తుగా స్వరం మార్చారు. అణు ఒప్పందంపై చర్చలకు రావా లని ఇరాన్‌కు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి తాజాగా ఒక లేఖ కూడా విడుదల చేశారు.సైనిక చర్య తీసుకుంటే ఇరాన్ భయంకరమైన పరిణామాలు చవిచూసే పరిస్థితి ఏర్పడుతుంది గనుకే చర్చలకు పిలుపునిచ్చానని ట్రంప్ వివరణనిచ్చారు. తొలిసారి అధికారంలోకొచ్చినప్పుడు అంతక్రితం ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందాన్ని కాస్తా ట్రంప్ 2018లో ఏకపక్షంగా రద్దుచేశారు. అది కేవలం అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం కాదు. వియన్నాలో 2015 జూలై 14న కుదిరిన ఆ ఒప్పందంపై భద్రతామండలిలోని అయిదు శాశ్వత సభ్య దేశాల(అమెరికా, చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్)తో పాటు జర్మనీ, యూరప్ యూనియన్(ఈయూ)లు, ఇటుఇరాన్ సంతకాలు చేశాయి. ఆంక్షలు సడలించటానికి అంగీకరించాయి.ఆ సమయంలో కారాలూ మిరియాలూ నూరిన రిపబ్లికన్‌లు తాము అధికారంలోకొస్తే ఒప్పందాన్ని రద్దు చేస్తామని ప్రకటించారు. ఇజ్రాయెల్ సైతం ఒప్పందాన్ని చారిత్రక తప్పిదంగా అభివర్ణించింది. ట్రంప్ ఏక పక్షంగా ఒప్పందం నుంచి వైదొలగినప్పుడు తమతో ఎందుకు చర్చించలేదని భాగస్వామ్య పక్షాలు ప్రశ్నించాయి. తాము మాత్రం ఆ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ప్రకటించాయి. జో బైడెన్ హయాంలో పాత ఒప్పందానికి ప్రాణప్రతిష్ఠ చేస్తారనుకుంటే సాధ్యపడలేదు.ట్రంప్ తాజా ప్రతిపాదనలో చర్చల ప్రస్తావన ఉన్నా నిజానికది మరిన్ని డిమాండ్లు తమముందుంచి లొంగదీసుకోవటానికేనని ఇరాన్ మత నాయకుడు ఆయతొల్లా అలీ ఖమేనీ చేసిన ప్రకటనను కొట్టిపారేయలేం. ఎందుకంటే ఇరాన్‌లో తమ కీలుబొమ్మ పాలకుడు మహమద్ రెజా పహ్లవీ (ఇరాన్ షా) 1979లో జరిగిన ఇస్లామిక్ విప్లవంలో పదవీచ్యుతుడైనప్పటినుంచీ అమెరికా ఆగ్రహావేశాలతో రగిలిపోయింది. ఆనాటినుంచి కొనసాగిన ఆంక్షల పర్వం ఎడతెరిపి లేకుండా నాలుగున్నర దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది.ఎప్పటికప్పుడు కొత్త ఆంక్షలు విధించటం కూడా పరిపాటైంది. 1988లో 290 మందితో వెళ్తున్న ఇరాన్ ప్రయాణికుల విమానాన్ని సైనిక విమానంగా భావించి అమెరికా కూల్చివేసింది. తాను విధించిన ఆంక్షల్ని మరింత విస్తృతం చేయటానికి 2006లో భద్రతామండలిలో తీర్మానం చేయించింది. 2012లో ఈ ఆంక్షలు మరింత కఠినతరం చేశారు. పర్యవసానంగా పసిపిల్లలకు పాలడబ్బాలు, ఔషధాలు మొదలుకొని అనేక నిత్యావసర వస్తువులు దొరక్క ఇరాన్ ప్రజానీకం తల్లడిల్లిపోయారు. అకాల మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది.తన ప్రధాన ఆదాయ వనరైన ముడిచమురు ఎగుమతుల్లో సింహభాగం నిలిచిపోవటంతో... అమె రికా బ్యాంకుల్లోవున్న వేలాదికోట్ల విలువైన బంగారం, నగదు డిపాజిట్ల స్తంభించటంతో ఇరాన్ ఎన్నో అగచాట్లు పడింది. అణ్వాయుధాల విషయంలో ఇరాన్ వాదన సమంజసమైనది. అణు కార్య క్రమంపై కేవలం తమతోనే చర్చిస్తే సరిపోదని, పశ్చిమాసియా దేశాలను సైతం భాగస్వాముల్ని చేయాలని ఆ దేశం మొదటినుంచీ కోరుతోంది. ఆ చర్చ అంతిమంగా ఈ ప్రాంతంలో అణ్వస్త్ర నిషేధానికి తోడ్పడాలని వాదిస్తోంది.గత ఒప్పందం రద్దయ్యాక అమెరికా, ఇరాన్‌లమధ్య పర స్పరం అవిశ్వాసం పెరిగిపోయింది. దాన్ని తొలుత తొలగిస్తే తప్ప అడుగు ముందుకు పడదు. ట్రంప్ తాజా ప్రతిపాదనలోని ముఖ్యాంశాలేమిటో ఎవరికీ తెలియదు. ఒబామా హయాంలో కుదిరిన పాత ఒప్పందం ఇరాన్‌కు అనుకూలంగా ఉన్నదని ట్రంప్ ఆరోపించారు. దాన్ని మరింత పకడ్బందీగా మారుస్తామన్నారు. ఖమేనీ స్పందన స్పష్టంగా ఉంది. తాము కేవలం ఇరాన్ అణు కార్యక్రమానికి పరిమితమై మాట్లాడతామని, ఇతర అంశాలు ఒప్పుకోబోమని చెప్పారు. క్షిపణుల తయారీ వ్యవహారంపై మాట్లాడే ఉద్దేశంతోనే అమెరికా స్వరం మార్చిందని ఆయన అభిప్రాయంలా కనబడుతోంది.సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్ నిరుడు జూన్‌లో ఇరాన్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాక ఆ దేశం వైఖరి మారింది. అగ్రరాజ్యాలతో చర్చించి 2015 నాటి అణు ఒప్పందం వంటిది కుదుర్చు కోవటానికి తాను సిద్ధమని ఆయన ఇప్పటికే చెప్పారు. అటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్‌కు మంచి సంబంధాలే వున్నాయి. ఇరాన్‌తో ఒప్పందానికి తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే పుతిన్ హామీ ఇచ్చారు. అమెరికా నిఘా వర్గాల అంచనా ప్రకారం ఇరాన్ ఇంకా అణ్వస్త్ర తయారీ స్థాయికి ఎదగలేదు.ట్రంప్ తొలి ఏలుబడి నాటికి పశ్చిమాసియాలో ఇరాన్ దాదాపు ఏకాకి. సౌదీ అరేబి యాతో దానికి ఘర్షణ వాతావరణం ఉండేది. ఇప్పుడలా కాదు. ఇరాన్‌తో దాదాపు పశ్చిమాసియా దేశాలన్నిటికీ మెరుగైన సంబంధాలు ఏర్పడ్డాయి. ప్రపంచ వాణిజ్యాన్ని ఛిద్రం చేస్తున్న యెమెన్‌కు చెందిన హౌతీ మిలిటెంట్లతో ఇరాన్‌కు సాన్నిహిత్యముంది. అందువల్ల ఇరాన్‌తో నిజంగా ఒప్పందం కుదిరితే అది ప్రపంచ శాంతికి దోహదపడుతుంది. అయితే ఇరాన్‌నుంచి ఆశించే ఎలాంటి ఆచరణైనా ఇజ్రాయెల్‌కు కూడా వర్తింపజే సినప్పుడే ఇదంతా సాధ్యమవుతుంది. కాని పక్షంలో ఈ సమస్య రావణకాష్టంలా రగులుతూనే ఉంటుంది.

## ఈ సరిహద్దులు చాలా స్పెషల్ గురూ..


# గీత దాటితే దేశం మారుతుంది

దేశాలను కలిపే అపురూప దృశ్యాలు

ప్రపంచంలోని కొన్ని చిత్రమైన సరిహద్దులు

ఒకే ఊరు, రెండు దేశాలు.. ఇళ్లలోనే దేశాలు మారిపోయే పరిస్థితి

అమెరికా-కెనడా మధ్య లైబ్రరీలోనే అంతర్జాతీయ సరిహద్దు






దేశాల మధ్య ఉండే సరిహద్దులు సాధారణంగా విభజనకూ, నియంత్రణకూ చిహ్నాలుగా కనిపిస్తాయి. కానీ కొన్ని సరిహద్దులు ఇందుకు మాత్రం రెండు ప్రాంతాల మధ్య సాంస్కృతిక వారధులుగా, విభిన్న అనుభూతులను పంచుతూ ఆశ్చర్యపరుస్తాయి. కేవలం మ్యాప్‌లోని గీతలు మాత్రమే కాకుండా మానవ సంబంధాలను, చారిత్రక అనుబంధాలను ప్రతిబింబిస్తాయి.

ఇటు ఛాయ్.. అటు మోమోలు (భారత్-నేపాల్)..

భారతదేశం-నేపాల్ మధ్య ఉత్తరాఖండ్‌లోని ధార్‌చులా, నేపాల్‌లోని ధార్‌చులా పట్టణాలు కాళీ నదికి ఇరువైపులా విస్తరించి ఉన్నాయి. ఒకే పేరుతో రెండు దేశాల్లో ఉన్న ఈ ప్రాంతం, సరిహద్దు ఉన్నప్పటికీ ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపుతుంది. ఇక్కడ ప్రజలు పాస్‌పోర్ట్ తనిఖీలు లేకుండానే స్వేచ్ఛగా అటూఇటూ రాకపోకలు సాగిస్తుంటారు. ఒకవైపు భారతీయ ఛాయ్ దొరికితే, మరికొన్ని అడుగుల దూరంలో నేపాలీ




మోమోలు రుచి చూడవచ్చు.

ఇళ్ల మధ్యలో దేశాలు మారిపోతాయ్ (బెల్జియం-నెదర్లాండ్స్)..

బార్లే పట్టణం పరిస్థితి మరీ విచిత్రంగా ఉంటుంది. ఇక్కడ సరిహద్దు రేఖలు వీధుల మధ్య నుంచే కాకుండా, కొన్ని ఇళ్ల మధ్యలోంచి కూడా వెళ్తాయి. ఒకే ఇంట్లో ఉంటూనే రెండు దేశాల పౌరసత్వం కలిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత.



లైబ్రరీలో రెండు దేశాల సరిహద్దు (అమెరికా-కెనడా)..

అమెరికాలోని డెర్బీ లైన్, కెనడాలోని స్టాన్‌స్టెడ్ పట్టణాల మధ్య సరిహద్దు ఒక పబ్లిక్ లైబ్రరీ గుండా వెళుతుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత శాంతియుతమైన, విలక్షణమైన సరిహద్దుల్లో ఒకటిగా నిలుస్తుంది.

దేశాలు మాత్రమే వేరు (భారత్-మయన్మార్)..




మణిపూర్‌లోని మోరే వద్ద భారతదేశం-మయన్మార్ సరిహద్దు రెండు దేశాల సంస్కృతుల మేళవింపునకు అద్దం పడుతుంది. ఇక్కడ స్థానిక ప్రజలు ఒకే రకమైన వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు పంచుకుంటూ, భాషాపరమైన సారూప్యతలతో కలిసిమెలిసి జీవిస్తారు. ఇలాంటి సరిహద్దులు దేశాలను భౌగోళికంగా విడదీసినా, ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## ఫేక్ సర్టిఫికెట్‌తో 50కి పైగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంబీబీఎస్ డాక్టర్!


ఫరీదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నకిలీ కార్డియాలజిస్ట్ బాగోతం

ఎనిమిది నెలల పాటు కొనసాగిన వైద్యుడి మోసం

కొందరు రోగులకు తీవ్ర అనారోగ్యం.. మరికొందరి మృతి

మరో కార్డియాలజిస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో మోసపూరిత చర్యలు

నకిలీ పత్రాలు బయటపడటంతో ఆసుపత్రి నుంచి తొలగింపు



ఢిల్లీ: హర్యానాలోని ఫరీదాబాద్‌లో వైద్యరంగంలోనే అత్యంత దారుణమైన మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. కేవలం ఎంబీబీఎస్ డిగ్రీ మాత్రమే ఉన్న ఒక వైద్యుడు ఏకంగా కార్డియాలజిస్ట్‌గా నటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో 50కి పైగా గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఫరీదాబాద్‌లోని బాద్‌షా ఖాన్ సివిల్ ఆసుపత్రిలో డాక్టర్ పంకజ్ మోహన్ శర్మ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడు. సుమారు ఎనిమిది నెలలకు పైగా కార్డియాలజిస్ట్‌గా చలామణి అవుతూ గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించాడు. వాస్తవానికి అతడికి ఎంబీబీఎస్ పట్టా మాత్రమే ఉంది. గుండె వంటి కీలకమైన అవయవాలకు సంబంధించిన సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి అతనికి ఎలాంటి అధికారిక అర్హత లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నకిలీ వైద్యుడు, ప్రస్తుతం ప్రాక్టీస్‌లో ఉన్న మరో నిజమైన కార్డియాలజిస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఉపయోగించి ఈ మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. అతడితో సర్జరీ చేయించుకున్న అనేక మంది రోగులు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారని, వారిలో కొందరు మరణించినట్లు కూడా సమాచారం.

మోసం బయటపడిందిలా..

ఈ దారుణం ఒక రోగి ద్వారానే వెలుగులోకి వచ్చింది. డాక్టర్ శర్మ చేతిలో చికిత్స పొందిన ఒక రోగి, అనుమానంతో అసలు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడంతో విషయం బయటపడింది. దీనితో ఆసుపత్రి యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. విచారణలో డాక్టర్ పంకజ్ మోహన్ శర్మ సమర్పించిన పత్రాలు నకిలీవని తేలింది.

### వైద్యుడి తొలగింపు

నకిలీ పత్రాలతో మోసం చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ పంకజ్ మోహన్ శర్మను తక్షణమే విధుల నుంచి తొలగించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కీలకమైన గుండె ఆపరేషన్లు చేయడానికి అతనికి ఎలాంటి అధికారం లేదని, ఇది చాలా తీవ్రమైన నేరమని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

## ఐపీవో బాటలో లలితా జువెలరీ..

# రూ.1700 కోట్ల సమీకరణకు ప్రణాళిక

పబ్లిక్ ఇష్యూకు లలితా జువెలరీ మార్ట్ సన్నాహాలు

ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ షేర్ల విక్రయం

కొత్తగా 12 స్టోర్ల ఏర్పాటుకు నిధుల వినియోగం

ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈలలో షేర్ల లిస్టింగ్





ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు (ఐపీవో) వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీని ద్వారా సుమారు రూ.1700 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. సమీకరించదలచిన మొత్తంలో రూ.1200 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయాలని లలితా జువెలరీ ప్రతిపాదించింది. దీనికి అదనంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో సంస్థ ప్రమోటర్ అయిన కిరణ్ కుమార్ జైన్ తన వాటా నుంచి రూ.500 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. చెన్నై కేంద్రంగా




కార్యకలాపాలు సాగిస్తున్న లలితా జువెలరీకి దక్షిణ భారతదేశంలోని పలు నగరాల్లో మొత్తం 56 రిటైల్ విక్రయశాలలు ఉన్నాయి. 2022-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సంస్థ ఆదాయాల్లో ఏటా సగటున 43.62 శాతం వృద్ధి నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, సంస్థకు కొంత రుణ భారం కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఐపీవో ద్వారా లభించే నిధులను ప్రధానంగా వ్యాపార విస్తరణకు ఉపయోగించనున్నారు. కొత్తగా 12 స్టోర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు కూడా ఈ నిధులను కేటాయించనున్నారు. ఐపీవో ప్రక్రియ పూర్తయిన తర్వాత సంస్థ ఈక్విటీ షేర్లను ఎన్‌ఎస్‌ఈ (జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్), బీఎస్ఈ (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్)లలో నమోదు చేయిస్తారు.

ఈ పబ్లిక్ ఇష్యూకు ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఈక్విరస్ కేపిటల్ సంస్థలు లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. ఎంయూఎఫ్‌జీ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐపీఓకు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఇప్పటికే భారత స్టాక్ మార్కెట్లో టైటాన్ ఇండియా, కళ్యాణ్ జువెలర్స్, పీసీ జువెలర్స్, పీఎన్ గాడ్గిల్ జువెలర్స్, తంగమలై, త్రిభోవన్‌దాస్ భీమ్‌జీ జవేరి (టీబీజడ్) వంటి పలు ఆభరణాల విక్రయ సంస్థలు లిస్టయి ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు లలితా జువెలరీ కూడా ఈ జాబితాలో చేరనుంది.

## ఆరువేల మార్క్‌ను దాటిన కొవిడ్ కేసులు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కొవిడ్ వేగంగా విజృంభిస్తోంది. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6,000 మార్క్‌ను దాటినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ఆదివారం ప్రకటించింది. కొత్తగా 6,133 కేసులు నమోదు కాగా, గడిచిన 24 గంటల్లో ఆరు మరణాలు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. 48గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా, కేరళ మొదటి స్థానంలో ఉందని తెలిపింది. గుజరాత్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ తరువాతి స్థానాల్లో ఉన్నాయని పేర్కొంది. ఈ ఏడాది జనవరి నుండి దేశంలో 65 మరణాలు నమోదుకాగా, మే 22 నాటికి దేశంలో మొత్తం 257 యాక్టివ్ కేసులు ఉన్నాయి. పెరుగుతున్న కేసుల దృష్ట్యా కేంద్రం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను నిర్వహిస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఆక్సీజన్, ఐసోలేషన్ బెడ్‌లు, వెంటిలేటర్లు మరియు అవసరమైన మెడిసెన్స్‌ను అందుబాటులో ఉండేలా చూడాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

## గాజాలో యుద్ధాన్ని ముగించాలంటూ రోమ్‌లో భారీ ప్రదర్శన



రోమ్ : గాజాలో యుద్ధాన్ని వెంటనే ముగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సుమారు 30,000మంది ప్రదర్శనకారులు రోమ్ వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ఇటలీ ప్రధాన ప్రతిపక్షమైన వామపక్షంతో పాటు పలు పార్టీల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన నిరసనకారులు ర్యాలీలో పాల్గన్నారు. వీరిలో చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయి. మితవాద ప్రభుత్వం మౌనంగా ఉందని, గాజాలో మారణకాండపై ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా, ప్రతిపక్ష పార్టీల జెండాలను చేతబూని "ఊచకోతను ఆపండి, కుట్రను ఆపండి" అనే ప్లకార్డులను నిరసనకారులు ప్రదర్శించారు. పాలస్తీనియన్ల ఊచకోతకు, ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూ నేరాలను ఎండగట్టేందుకు ఇది ఒక అపారమైన ప్రజా ప్రతిస్పందన అని ఇటలీ సెంటర్ లెఫ్ట్ డెమోక్రటిక్ పార్టీ నేత ఎల్లీష్లీన్ పేర్కొన్నారు. మెలోనీ ప్రభుత్వ విధానం మాదిరిగా కాకుండా మౌనంగా ఉండని మరొక ఇటలీ ఉందని ఇటలీ ప్రధాని జార్జి మెలోనీని ఎండగడుతూ ఆమె పేర్కొన్నారు. అసాధారణమైన ఊచకోత జరిగినప్పటికీ, క్రూరమైన, అనుచితమైన ప్రతిచర్య జరిగినప్పటికీ ఇటాలియన్ ప్రభుత్వం స్పందించడం లేదని ట్యునీషియా ప్రదర్శనకారుడు ఒకరు అన్నారు.

## రాహుల్ గాంధీని ప్రజలు తిరస్కరించారు, అందుకే ఆయనకు కోపం..



న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం తీవ్ర విమర్శలు చేశారు. "రాహుల్ గాంధీని ప్రజలు తిరస్కరించినప్పటికి నుంచి ఆయన ప్రజాస్వామ్య ప్రక్రియను పదే పదే అవమానిస్తున్నారు" అని ఆరోపించారు. "రాహుల్ గాంధీ నిరంతరం ప్రజాస్వామ్య ప్రక్రియను అవమానిస్తున్నారు. ఆయన ప్రజాతీర్పును పదే పదే అగౌరపరుస్తున్నారు. ప్రజలు రాహుల్ గాంధీని తిరస్కరించారు. ప్రతీకారంగా ఆయన ప్రజల్ని తిరస్కరిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీని మరింత క్షీణతలోకి నెట్టివేస్తుంది" అని ఫడ్నవీస్ అన్నారు. దీనికి ముందు, శనివారం రోజు రాహుల్ గాంధీ ఒక వార్తా పత్రిక కథనంలో.. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు "ప్రజాస్వామ్యాన్ని మోసగించడానికి ఒక ప్రణాళిక" అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో "మ్యాక్ ఫిక్సింగ్" జరిగినట్లు బీహార్ లో కూడా చేస్తారని ఆయన ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ వాదనల్ని "పూర్తిగా అసంబద్ధం" అని కేంద్రం ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. దీనికి కౌంటర్‌గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం వార్తా కథనంలో రాహుల్ గాంధీ తీరును ప్రశ్నించారు. "ప్రజాస్వామ్య ప్రక్రియ, రాజ్యాంగ సంస్థలపై నిరంతరం సందేహాలు వ్యక్తం చేయడం ద్వారా, దేశాన్ని ఎటు వైపు తీసుకెళ్తున్నారు..? ఎలాంటి విషాన్ని వ్యాపింపచేస్తున్నారు..?" అని అడిగారు. "మహారాష్ట్రలో ఓటమి ఎంత తీవ్రంగా బాధించిందో నాకు అర్థమైంది. కానీ మీరు రైతులు, మహిళలు, పౌరులు,మహారాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని ఇలా అవమానించడం కొనసాగిస్తే, రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు. ముఖ్యమంత్రిగా, ప్రజా సేవకుడిగా, మహారాష్ట్ర ప్రజలకు జరిగిన ఇటువంటి అవమానాన్ని నేను ఎల్లప్పుడూ ఖండిస్తాను" అని ఫడ్నవిస్ అన్నారు. గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 288 సీట్లకు గానూ 235 సీట్లను గెలుకుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లోని కాంగ్రెస్-16, శివసేన (ఠాక్రే)-20, శరద్ పవార్ ఎన్సీపీ-10 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఆరు దశాబ్ధాలలో తొలిసారిగా ప్రతిపక్ష నాయకుడి హెూదా పొందలేకపోయారు.

## అమరావతి ప్రజలకు జగన్, భారతీ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే..!



**అమరావతి,:**అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. ఇటీవల వైస్సార్సీపీ నాయకుల మాటలు రాష్ట్ర గౌరవాన్ని భంగపరచేలా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అమరావతిని కించపరిచేలా పదాలను ఉపయోగించడంపై తీవ్ర అభ్యంతరకరం చేసారు. అమరావతి అంటేనే జగన్మోహన్ రెడ్డికి అక్కసు.. మూడు రాజధానులు పేరుతో విషం కక్కారని హెూం మంత్రి వ్యాఖ్యానించారు. వైసీపీ పాలన మొదటి నుంచీ అమరావతిని నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా తీసుకున్నట్లు ఆమె ఆరోపించారు. అమరావతి సాధన పోరాటంలో 270 మంది చనిపోయారు. ఇప్పుడు పునర్నిర్మాణ పనులు వేగంగా సాగుతుంటే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? అని ఆమె ప్రశ్నించారు. అమరావతిని వేశ్యల రాజధాని అని అభద్రంగా చెప్పే వారిని ప్రోత్సహించిన వారెవరో బయట పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఇక చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన మీటింగ్‌లో ప్రభుత్వాన్ని వ్యతిరేకించేలా మాట్లాడారని, కానీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడమంటే మహిళలను కించపరచడమా? అని అనిత ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పేరు దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి, ఆయన భార్య భారతీ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యల వెనుక కుట్రదారులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటాం. వారి పత్రిక, ఛానల్‌పై ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇక కృష్ణం రాజు కుమార్తెపై టీడీపీ సోషల్ మీడియాలో చేసిన పోస్టులపై స్పందిస్తూ, ఆ వ్యాఖ్యలు కూడా తప్పేనని చెప్పాను. ఆ పోస్టులను తొలగించమని సూచించానని అనిత చెప్పారు. ఒక వ్యక్తి చేసిన మూర?పు వ్యాఖ్యలను ఖండించాలి. కానీ అమరావతి రైతులు, మహిళల మధ్యకి వెళ్లి నిజంగా చెప్పగల ధైర్యం ఎవరికి ఉందో చూడాలి అంటూ విమర్శల దాడి చేశారు.

# బడికి బాట పడుతుందా!




దశాబ్దాలుగా బడికి బాటలు వేయాలని హెూరెత్తే నినాదాలతో, కార్యక్రమాలతో, ప్రచారాలతో ముందుకుపోతున్నా, ప్రభుత్వ బడులు కళకళలాడడంలేదనేది చేదైన విషయం. దీని ఫలితం సమాజంపైనా, భవితపైనా తీవ్రంగానే పడుతోంది. ప్రభుత్వ బడులు కళకళలాడడం అటుంచి, మూతపడి కనుమరుగవటం పెద్ద విషాదం. పెరుగుతున్న జనాభా ప్రకారం పెరగాల్సిన బడులు, ప్రభుత్వంలో మాత్రం తగ్గుతుంటే%ొ% ప్రయివేటు వ్యాపార పాఠశాలలు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల మానసిక ఆలోచనల్లో ప్రవర్తనల్లోనే పెద్ద మార్పు వచ్చింది. మానవ సంబంధాలపై కూడా తీవ్ర ప్రభావాన్ని కలుగచేసింది. కొనడం, అమ్మడం విలువల ఆధారంగానే మనుషుల మధ్య సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఇది మనకు కనపడకుండా జరిగే మార్పు. ఇక బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలూ చేతులెత్తేయటం, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దటంలో సమాజానికి బాధ్యత లేకపోవడం మూలాన అనేక అనర్థాలు పరిణమిస్తున్నాయి. ఇది లోతుగా ఆలోచించినపుడే బోధపడుతుంది. ఇప్పుడవేవీ ఆలోచించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అయితే ప్రజలు, పౌరసమాజమూ అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మరింత అనర్థం ఎదురవుతుంది. మానవ వనరులను మానవీయ మార్గంలో నైపుణ్యవంతంగా తీర్చడం, విలువల ప్రాతిపదికన అభివృద్ధి పరచడం అనేది ప్రభుత్వ ఆధీనంలోనే జరగాలి. జరుగుతుంది కూడా. కానీ ప్రభుత్వ ప్రాధాన్యతలు కూడా మారిపోయాయి. ప్రయివేటుకు ఊడిగం చేసే వ్యవస్థగా అదీ మారిపోయింది. అందుకనే కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు విద్యావ్యాపారానికి అనుకూల నిర్ణయాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమూ ప్రయివేటునే పెంచి పోషిస్తున్నది. విచ్చలవిడిగా ప్రయివేటు పాఠశాలలకు అనుమతులిస్తున్నారు. పాఠశాల నిర్వహణా ప్రమాణాలేవీ పట్టించుకోకుండానే ప్రయివేటు బళ్లు నడుస్తున్నాయి. కేవలం ఫలితాలు ఆధారంగానే బేరీజు వేస్తున్నారు. అయితే ఇందులో ప్రభుత్వ బడుల వైఫల్యమూ వుంది. దీనికి సవాలక్ష కారణాలున్నాయి. 'దేశభవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంద'ని కొఠారి కమీషన్ చెప్పిన విషయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కనీసంగా పదిశాతం నిధులు కేటాయించాలన్నదీ పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వాలూ విద్యపట్ల అంతే నిర్లక్ష్యంగా ఉన్నాయి. మారుతున్న అవసరాలకనుగుణంగా విద్యా వ్యవస్థను మలచుకోవడంలో విఫలమవుతున్నాయి. ప్రభుత్వ బడులకు సౌకర్యాలు, వసతులు కల్పించడంలోనూ పెద్ద లోపాలున్నాయి. ఆడపిల్లలకు అన్ని పాఠశాలల్లో మూత్రశాలలు లేవు. తరగతికొక గదిని, గదికొక ఉపాధ్యాయున్ని, పర్యవేక్షకులను ఏర్పాటు చేసుకోలేకపోయాము. ఆవాసాలకు అందుబాటులో పాఠశాలల్ని నిర్మించడం అటుంచి, విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో ఉన్నవాటినే మూసేస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు, ప్రభుత్వ బడులకు మధ్య అగాధం పెరుగుతోంది. విద్యార్థికి పాఠశాలను దూరంగా నెడుతున్నారు. విద్యా విలువను గ్రహించిన సామాన్య ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యత ఉండదనే అభిప్రాయంలోకి వచ్చారు. పేదరికంలో ఉన్న ప్రజలు కూడా తమ జీవితాలనూ తాకట్టు పెట్టి మరీ ప్రయివేటువైపు మొగ్గు చూపుతున్నారు. రంగురంగుల భ్రమలు, ఆంగ్ల మోజు ఆకర్షణకు గురిచేస్తున్నది. పేదలను ఫీజుల భారం మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఇప్పటికి కూడా గ్రామీణ ప్రాంతంలో పేద సామాన్య ప్రజలు ప్రభుత్వ బడులనే ఆశ్రయిస్తున్నారు. 26,106 ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు నమోదై ఉన్నారని తెలుస్తున్నది. అసలు విద్యార్థాలే చేరని పాఠశాలలూ వందల సంఖ్యలో ఉన్నాయని, వాటిని మూసివేసే ప్రమాదముందని తెలుస్తున్నది. బడులను మెరుగుపరచాలి. నాణ్యమైన విద్య దొరుకుతుం దనే విశ్వాసాన్ని తల్లిదండ్రులలో కలుగచేయాలి. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రజలపైన కూడా ఉంది. అంతేకాదు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలక భాగస్వా ములుగా ఉన్న ఉపాధ్యాయులపై మరింత ఎక్కువ బాధ్యత ఉంది. ప్రొ జయశంకర్ గారి పేరు మీద నడుపుతున్న బడిబాట కార్యక్రమం కేవలం కార్యక్రమంగా కాకుండా బడి బయట ఉన్న పిల్లలను, డ్రాపౌట్స్‌ను, ప్రభుత్వ బడిలోకి చేర్పించే పనిని ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ప్రజలు ఉమ్మడిగా నిబద్ధతతో చేపట్టాలి. ప్రాథమిక పాఠశాలలలో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలి. ఆకర్షణీయ బోధనా పద్ధతులతో ఆధునిక విధానాలతో తరగతుల నిర్వహణలో బడులు సాగినపుడు ప్రభుత్వ బడులు కళకళలాడుతాయి. ప్రభుత్వాలూ చిత్తశుద్ధితో కృషి చేసినపుడే బడిబాట లక్ష్యం నెరవేరుతుంది.

# తేలని చర్చలు.. తీరని ఉద్రిక్తతలు



ఉక్రెయిన్ రష్యా మధ్య శాంతి చర్చలకు ఒకవంక ప్రయత్నాలు జరుగుతుండగా, మరోవంక పరస్పరం దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. టర్కీ మధ్యవర్తిత్వంలో రెండోసారి రెండు దేశాల ప్రతినిధుల మధ్య శాంతి చర్చలు జరిగినా గంటలోనే ఎటూ తేలకుండా ముగిసిపోయాయి. కాల్పుల విరమణ ప్రసక్తి లేకుండా యుద్ధఖైదీల మార్పిడిపై మాత్రం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ చర్చలకు 24 గంటల ముందు రష్యాపై ఉక్రెయిన్ ప్రయోగించిన వందలాది డ్రోన్లు ఆదివారం రష్యా సైనిక స్థావరాలు అయిదింటిలో భారీ విధ్వంసం సృష్టించాయి. అంతకు ముందు రష్యా రెండుసార్లు ఉక్రెయిన్‌పై బాంబుల వర్షం కురిపించింది. రానురాను ఈ పరస్పర దాడుల పరిణామాలు ఎంతవరకు సాగుతాయో చెప్పలేం. రోజురోజుకూ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మొదటినుంచి అండదండలుగా నిలుస్తున్న ఐరోపా దేశాలు రష్యా దూకుడుపై ఆగ్రహంతో ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎంత నచ్చచెప్పినా రష్యా అధ్యక్షుడు పుతిన్ దురాక్రమణలను, దాడులను ఆపడంలేదని వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ సిద్ధమవుతోంది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని బ్రిటన్ హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని 41 బాంబర్ విమానాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. 2022 డిసెంబర్‌లో రష్యా భూభాగంలో ఉక్రెయిన్ తొలిసారి దాడులు మొదలు పెట్టింది. గత మూడేళ్లుగా డ్రోన్ల వినియోగంలో తన సామర్థ్యాన్ని ఉక్రెయిన్ మెరుగుపర్చుకుంది. ఉక్రెయిన్ డ్రోన్ల దాడి జరుగుతుందని, అపార నష్టం సంభవిస్తుందని రష్యా ఊహించలేదు. ఈ దాడుల్లో రష్యా టియు 95, టియు 120 విమానాలు విధ్వంసం అయ్యాయి. వీటిని రష్యా తిరిగి సమకూర్చుకోవాలంటే వేలాది కోట్ల రూబుళ్లు ఖర్చు పెట్టవలసి వస్తుందని నిపుణులు అంచనాగా చెబుతున్నారు. రష్యా దాడులవల్ల గత మూడేళ్లలో ఉక్రెయిన్ వేలాది మంది సైన్యాన్ని కోల్పోయినప్పటికీ పాశ్చాత్య దేశాల మద్దతుతో ఉక్రెయిన్ నిలబడగలుగుతోంది. నల్లసముద్రంలో రష్యా రణతంత్ర వ్యూహాలను ఛేదించడానికి డ్రోన్‌ల వినియోగంపైనే ఉక్రెయిన్ ఆధారపడుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ దృష్టిలో జెలెన్‌స్కీ పిపీలికం. ఎలాగైనా జెలెన్‌స్కీని పాదాక్రాంతం చేసుకోవాలన్న కక్ష పుతిన్‌లో పోవడం లేదు. అందుకే కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకరించినా పుతిన్ ఒప్పుకోవడం లేదు. కాల్పులు విరమణ కావాలంటే అనేక షరతులను పుతిన్‌ముందుకు తీసుకు వస్తున్నారు. ఉక్రెయిన్‌లో తాము ఆక్రమించుకున్న భూభాగాలను విడిచిపెట్టాలని, నాటో కూటమిలో ఉక్రెయిన్ సభ్యత్వం పొందరాదని, భవిష్యత్తులో యుద్ధానికి సిద్ధపడబోమని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని పుతిన్ ఆంక్షలు విధిస్తున్నారు. అసలు ప్రత్యక్షంగా తమతో చర్చలకు జెలెన్‌స్కీ సరిపోడని పుతిన్ అభిప్రాయం. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై 40 నెలలు గడుస్తోంది. రెండు దేశాల మధ్య విసుగు, అలసట ఛాయలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ భూమిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రష్యాతో పోలిస్తే ఉక్రెయిన్‌కు ఆయుధాల కొరత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. అందుకనే వినూత్నమైన డ్రోన్ దాడులను నిర్వహించడం ద్వారా తన దుర్బలత్వాలను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఉక్రెయిన్ తన ఖేర్సన్ సిటీని కోల్పోయిన తరువాత తాను కోల్పోయిన భూభాగాల్లో 2022 నుంచి ఎలాంటి విజయాలను సాధించలేదు. గత ఏడాదిగా 5000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని ఉక్రెయిన్ రష్యా వల్ల కోల్పోయింది. ఉక్రెయిన్ ముట్టడించిన కుర్స్‌ను రష్యా తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. రష్యా స్ప్రింగ్ (వసంత) దాడి ఇప్పుడు ఊపందుకోంది. సుమీ రీజియన్‌లో భూభాగాలను ఆక్రమించుకుంటోంది. ఉక్రెయిన్ వారాంతపు రష్యా వైమానిక దాడులతో చుట్టుకుపోతోంది. దీనికితోడు సైనిక బలగాల తీవ్ర కొరత, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో మద్దతు కొనసాగడంలో అనిశ్చితి ఇవన్నీ ఉక్రెయిన్‌కు తీరని ప్రతిబంధకాలుగా వెంటాడుతున్నాయి. మరోవంక రష్యాకు కూడా తమ ఇంధన వనరులపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులను నివారించడం కష్టంగా కనిపిస్తోంది. అలాగే నల్లసముద్రంలోని రష్యా దళాలపై ఉక్రెయిన్ దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేయడం రష్యాకు కలవరం కలిగిస్తోంది. రష్యా యుద్ధ రంగంలో ఏమాత్రం దూకుడు పెంచినా ఉక్రెయిన్‌నుంచి ఎదురుదాడి తప్పదు. ఇదే విధంగా యుద్ధం కొనసాగితే రెండు వైపులా అపార నష్టం తప్పదు. ట్రంప్ చొరవతో ప్రారంభమైన శాంతి చర్చలు కొద్దిపాటి పురోగతిని అందించాయి. ఈ సమయంలో ట్రంప్ తప్పుకోకూడదు. రష్యాకు చాలా కాలంగా ఫిర్యాదులు ఉన్నాయి. భవిష్యత్తు భద్రతా సమస్యలున్నాయి. ఇవన్నీ పరిష్కరించవలసి ఉంది. అయితే భవిష్యత్తులో తమపై దాడులు జరగకుండా ఉండేందుకు విశ్వసనీయమైన భద్రతా గ్యారంటీలను రష్యా నుంచి ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ విభేదాలను పరిష్కరించడంలోను, కాల్పుల విరమణ ఒప్పందం ఉభయ దేశాల మధ్య కుదర్చడం లోనూ కీలక సూత్రధారి అమెరికా ప్రభుత్వమే. ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య రెండో విడత చర్చలు విఫలమైన నేపథ్యంలో కనీసం ఈ నెలాఖరులోగా రెండు దేశాల అధ్యక్షులు ప్రత్యక్షంగా చర్చలు జరిపితేనే పరిష్కారం లభిస్తుందని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ చేసిన ప్రతిపాదన సమంజసమే అనిపిస్తోంది.

# నిజాలు దాచిపెట్టి.. జిడిపి కనికట్టు




దేశంలో జిఎస్‌టి (గూడ్స్ అండ్ సర్వీస్ పన్ను) వసూళ్లు బాగా పెరిగాయి. మే నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ. 2 లక్షల కోట్లను దాటింది. ఏప్రిల్‌లో జరిగిన లావాదేవీల వల్ల మే నెలలో దాని ఫలితాలు కనిపించాయి. ఆర్థిక అస్థిరత నెలకొన్న పరిస్థితుల్లో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలు అల్లకల్లోలమై ప్రపంచ వాణిజ్యం గందరగోళంలో పడిన తరుణంలో ఈ విధంగా జిఎస్‌టి వసూళ్లు అమాంతంగా పెరగడం ఆశ్చర్యమే. వాణిజ్యం పుంజుకుని దిగుమతుల నుంచి 25 శాతం ఆదాయం పెరిగింది. జిఎస్‌టి రెండింతలు పెరగడం బలమైన ఆర్థిక కార్యకలాపాలకు, పన్నుల వసూలు వ్యవస్థలో పరిపక్వతకు సంకేతాలుగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2025లో భారత్ 7.4 శాతం జిఎస్‌టితో ప్రపంచ నాలుగో ఆర్థిక వ్యవస్థగా రూపొందడానికి జపాన్‌ను అధిగమిస్తుందని ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) బాహాటంగా ప్రకటించింది. ఇవి గుర్తింపదగిన మైలురాళ్లుగా చెప్పుకున్నప్పటికీ సంపూర్ణ స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) ఆధారంగా మాత్రమే పోలికలు ఉంటాయి. కానీ ప్రస్తుత జీవన వాస్తవాలపై జిడిపి పరిమిత అంతర్ దృష్టిని అందిస్తుంది. ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి సంపూర్ణ జిడిపి గణాంకాలు మాత్రమే ఉపయోగపడతాయి. కానీ సంపద పంపిణీ ఎలా చేయబడుతుందో, దేశం ఎలా అభివృద్ధి చెందిందో, ప్రజలు ఎలా విలవిల్లాడుతున్నారో, తదితర వాస్తవాలను పట్టుకోలేకపోతున్నాయి. జనాభా పరిమాణం, జీవన వ్యయం, ఆదాయ అసమానతలను కప్పిపుచ్చుతున్నాయి. ఒక దేశం మొత్తం మీద పెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండవచ్చు. కానీ అది తప్పనిసరిగా సంపదకు అనుగుణంగా ఉండదు. అలాగే అభివృద్ధి చెందిన జీవన ప్రమాణాలను ప్రతిబింబించదు. ఉదాహరణకు భారత్ సంపూర్ణ జిడిపి (బిలియన్ డాలర్లలో) 2000 సంవత్సరంలో 468.4 బిలియన్ డాలర్ల నుంచి 2025 లో 4,187 బిలియన్ డాలర్లకు పెరిగినట్టు అంచనా వేయబడింది. ఈ ప్రక్రియలో జపాన్ గణాంకాలను తృటిలో అధిగమించడమవుతోంది. కానీ వాస్తవాలను విశ్లేషిస్తే భారతదేశ తలసరి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి పెర్ కేపిటా) అంటే ఒక సంవత్సరంలో ఒక వ్యక్తికి లభించే సగటు ఆదాయం 2025లో జపాన్ తలసరి ఆదాయం కన్నా 12 రెట్లు తక్కువగానే ఉంది. ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడానికి పోలెండ్‌ను మనం పోల్చిచూద్దాం. దిగువ మధ్యాదాయం నుంచి అధిక ఆదాయ ఆర్థికానికి తరచుగా త్వరితంగా పరివర్తన చెందే దేశంగా ప్రస్తావించబడుతోంది. పోలెండ్ మొత్తం జిడిపి చూస్తే భారత జిడిపి కన్నా నాలుగు రెట్లు చిన్నది. కానీ పరిశీలిస్తే ఆ దేశం తలసరి జిడిపి తొమ్మిది రెట్లు ఎక్కువ. ఆర్థిక వృద్ధి అన్నది దేశ పురోగతికి ముఖ్యమైన సూచిక. అదే విధంగా సామాజిక, విద్య, ఆరోగ్య రంగాలతోపాటు ప్రజాస్వామ్య సూచికలు సాధించిన పురోగతిని అంచనా వేయడం కూడా అంతే ముఖ్యం.ఇవన్నీ వాస్తవ పురోగతిని లెక్కకట్టడానికి అర్థవంతమైన ప్రమాణాలు. రెండు దశాబ్దాల నాటి డేటా ఆధారంగా భారత్, పోలెండ్, జపాన్ దేశాల పురోగతిని పరిశీలిస్తే మొట్టమొదట ఉద్యోగాల స్వభావాన్ని లెక్కలోకి తీసుకోవాలి. 2023 వరకు భారత దేశ శ్రామికశక్తి 45% ఇంకా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటోంది. దీనికి విరుద్ధంగా పోలెండ్, జపాన్ దేశాల్లో ఈ పరిస్థితి 10 శాతం కన్నా తక్కువగా ఉంది. ఆయా దేశాల్లో పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉద్యోగాలు 10 శాతం మించి పెరిగాయి. ఇక సాధారణ ఉపాధిలో వేతనాలు, జీతాలు పొందే కార్మికుల వాటాను పరిశీలిస్తే ఎవరైతే అధికారిక ఒప్పందాల్లో ఉన్నారో వారు భారత్‌లో 2023లో కేవలం 23.9% మాత్రమే ఉండగా, జపాన్‌లో 91%, పోలెండ్‌లో 80.1% ఉన్నారు. కాలేజీ స్థాయి చదువుల్లో 2022లో భారత్‌లో 32.7% మాత్రమే నమోదు ఉండగా, జపాన్‌లో 65%, పోలెండ్‌లో 75% ఉంది. ఆరోగ్యం విషయంలో భారత్‌లో వ్యక్తి సరాసరి గరిష్ఠ ఆయుర్దాయం 72 ఏళ్లు కాగా, జపాన్‌లో 84 ఏళ్లు, పోలెండ్‌లో 78.5 ఏళ్లుగా ఉంది. ఆరోగ్య సంరక్షణ ఎంతవరకు ప్రాప్తిస్తుందో అన్నది ఆ దేశంలోని శిశు మరణాల రేటును ప్రతిబింబిస్తుంది. ఏడాది లోపు వయసున్న శిశువుల్లో వెయ్యి జననాల్లో ఎన్ని మరణాలు ఉన్నాయో దానిని బట్టి ఆరోగ్య సంరక్షణను పరిగణించవచ్చు ఆయా దేశాల్లో శిశు మరణాల రేటు 2000 నుంచి 2023 మధ్య కాలంలో సగానికి సగం తగ్గగా, భారత్‌లో ఈ రేటు 24.5 శాతం వరకు ఉంది. జపాన్, పోలెండ్ దేశాల్లో వెయ్యి జననాల్లో ఐదు కన్నా తక్కువ మరణాల రేటు ఉంది. ఇవన్నీ కలిపి మానవ అభివృద్ధి సూచికను ఆయా దేశాల్లో సూచిస్తాయి. ఆరోగ్యం, విద్య రంగాలు, జీవన వ్యయం ఈ విధంగా మొత్తం సాధించిన లక్షాలను మానవ అభివృద్ధి సూచిక కింద పరిగణిస్తారు. ఇది 0 నుంచి 1 మధ్యలో లెక్కిస్తారు. 1 అన్నది ఎక్కువ మానవాభివృద్ధి కింద వస్తుంది. భారత్ హెచ్‌డిఐ (మానవాభివృద్ధి సూచిక) 2023 లో 0.635 గా చాలా కనీసంగా పరిగణింపబడగా, జపాన్, పోలెండ్‌ల్లో 0.9 మార్కును దాటింది. ఇది ఎక్కువ మానవాభివృద్ధికి సంకేతం. భారత తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద రూ. 1,72,000 కు చేరినట్టు జాతీయ గణాంక కార్యాలయం వెల్లడించింది. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చాక దాదాపు 99 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయంలో వచ్చిన వృద్ధి చాలా తక్కువని ప్రముఖ ఆర్థికవేత్తలు చెబుతున్నారు. తలసరి ఆదాయం దేశ ప్రజల ఆదాయాల సగటు అని, సగటు ఎప్పుడూ ఆర్థిక అసమానతలను ప్రతిబింబించదని పేర్కొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com